అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 24-12-2023
సంపుటి : 9 సంచిక : 353
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

సంఘ్ సన్నిహితులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు!

పక్కదారి పడుతున్న నియామక ప్రక్రియ

- అధ్యాపకులు, ఎంపీల ఆగ్రహం



సంఘ్ పరివార్‌కు సన్నిహితంగా ఉండే అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కట్టబెట్టేందుకు వీలుగా ఢిల్లీ యూనివర్సిటీలో నియామక ప్రక్రియ చేపట్టిందని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు, పలువురు ఎంపీలు ఆరోపించారు.

వివరాలు 13లో..



మిమిక్రీ నేరమా?

సభాధ్యక్షుడిని అనుకరిస్తే కుల దూషణ అవుతుందా?

- హాస్యానికి వక్రభాష్యం చెబుతున్న కేంద్ర ప్రభుత్వం
- అదే పని మోడీ చేస్తే తప్పు కాదా?

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వం హాస్య చతురతను కూడా అర్థం చేసుకోలేకపోతోంది. రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌ను అనుకరిస్తూ తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ చేసిన మిమిక్రీ బీజేపీకి ఆగ్రహం తెప్పించింది. బీజేపీ నేతలందరూ ఆయనపై ముప్పేట దాడి చేశారు. పరిశీలకులు మాత్రం బెనర్జీ చర్యను నిరసనగానే చూశారు. మోడీ ప్రభుత్వం మాత్రం దీనిని జాట్లకు జరిగిన అవమానంగా చిత్రీకరించించింది.

వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోడీ గతంలో అనేక సందర్భాలలో ప్రత్యర్థులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి 'దీదీ ఓ దీదీ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ఎవరు మరిచిపోతారు? కాంగ్రెస్ నేత శశిథరూర్ భార్య సునంద పుష్కర్‌ను ఉద్దేశించి 'యాభై కోట్ల రూపాయల గర్ల్‌ఫ్రెండ్' అంటూ చేసిన వ్యాఖ్యను ఎవరు మరువగలరు?

మోడీ తన ఎన్నికల ప్రచార సభలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని 'పప్పు' అని అనేక



సందర్భాలలో ఎత్తిపొడిచారు. ప్రతిపక్ష నాయకులను వెక్కిరిస్తూ, అనుకరిస్తూ పార్లమెంటులో వ్యాఖ్యలు చేశారు. మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీని కూడా ఆయన వదిలిపెట్టలేదు. అన్సారీ పాలనాపరమైన అనుభవమంతా మైనారిటీ వ్యవహారాలు, ముస్లిం ప్రపంచానికే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఓ దౌత్యవేత్తగా అన్సారీ రికార్డును ఆయన విస్మరించారు. ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు పాఠశాలల్లో కన్పిస్తాయి. అక్కడ బలవంతులైన విద్యార్థులు బలహీనుల్ని ర్యాగింగ్ చేయడం పరిపాటి. ధన్‌కర్‌ను బెనర్జీ అనుకరించడాన్ని సభ్యులందరూ ఆస్వాదిస్తుంటే రాహుల్ గాంధీ తన ఫోన్‌లో ఆ దృశ్యాన్ని బంధించారు. అయితే పలు వార్తా ఛానల్స్ దీనిని తప్పుగా అర్థం చేసుకున్నాయి. రాహుల్ తాను తీసిన వీడియోను సామాజిక మాధ్యమాలలో షేర్ చేసి, తద్వారా అధ్యక్ష స్థానాన్ని మరింత అవమానించేందుకు ప్రయత్నించారంటూ అవి వాస్తవాన్ని వక్రీకరించాయి. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై హోం మంత్రి ఎందుకు ప్రకటన చేయలేదు? భద్రతా వైఫల్యాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, విచారణకు ఆదేశించిందని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ఇద్దరూ మీడియాకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. అదేమిటంటే విచారణ కమిటీకి సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ అనీష్ ...13లో

> 'ఎంపీలు కూర్చున్నప్పుడు నేను వీడియో తీశాను. అది నా ఫోన్‌లోనే ఉంది. మీడియా దానిని చూపించింది. మా ప్రతిపక్ష సభ్యులు 150 మందిని సభ నుండి గెంటేశారు. దానిపై మీడియాలో ఎలాంటి చర్చ జరగలేదు. మా ఎంపీలు కలత చెంది బయట కూర్చున్నారు. కానీ మీరేమో మిమిక్రీ గురించి చర్చిస్తున్నారు ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ల మధ్యే వివాదాస్పద నూతన చట్టాలపై ఎలాంటి చర్చ జరపకుండా సభ ఆమోదించింది. తనకు ఉన్న మందబలాన్ని అడ్డం పెట్టుకొని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నీరుకార్చింది. భారత పార్లమెంట్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో మెజారిటీ సభ్యులపై సస్పెన్షన్ వేటు వేసింది. లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంలో జవాబుదారీతనం లేకుండా చేసింది. దీనిపైనా మీడియాలో ఏ చర్చా లేదు.
> - రాహుల్ గాంధీ

28 నుంచి మరో రెండు

గ్యారెంటీలు

మహిళలకు రూ 2,500 ఆర్థిక సాయం

- రూ.500కే గ్యాస్ సిలిండర్
- ధరణి పోర్టల్‌పై అభిప్రాయాల సేకరణ
- ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ అమలుపై సమీక్ష
- నేటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం దిశా నిర్దేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పనుంది. కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నది. అందులో మరో గ్యారంటీ అయిన 'మహాలక్ష్మి పథకం'పై ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న కలెక్టర్ల సమావేశంలో కీలక ప్రకటన చేయనున్నట్టు తెలిసింది. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ. 500కే గ్యాస్‌సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈనెల 28న కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాలక్ష్మి పథకం అమలుపై సీఎం కీలక ప్రకటన చేయనున్నారు. మహిళలకు రూ. 2,500 ఇస్తామనే హామీ అమలుపై సర్కారు నిర్ణయం తీసుకోనుంది. లబ్దిదారుల ఎంపిక, దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్లకు సీఎం స్పష్టత ఇవ్వనున్నారు. రెండు పథకాలకు ఎంత ఖర్చు అవుతుందనే విషయాన్ని ఇప్పటికే అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చర్చించినట్టు తెలిసింది. గ్యాస్‌సిలిండర్ సబ్సిడీ కోసం ఇప్పటికే వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద కేవైసీ కోసం బారులు ...13లో

తక్కువ దూరానికి

పల్లెవెలుగు ఎక్కండి

మహిళా ప్రయాణీకులకు టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణీకులు తక్కువ దూరానికి పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించాల ని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. తక్కువ దూరానికి కూడా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కడం వల్ల దూరప్రాంత ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నదని శనివారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రయాణీకులు సహకరించాలని కోరారు. కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులను ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారనీ, దీనివల్ల ప్రయాణ సమయం పెరుగుతుందని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సులను అనుమతించిన స్టేజీల్లోనే ఆపడం జరుగుతుందని స్పష్టంచేశారు. దూర ప్రాంత ప్రయాణీకులకు ప్రాధాన్యత ఇచ్చి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

ప్రయివేట్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

సిబ్బంది అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం

నవతెలంగాణ-మెహిదీపట్నం

హైదరాబాద్ గుడిమల్కాపూర్‌లోని అంకుర ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అయితే ఆస్పత్రి సిబ్బంది వెంటనే స్పందించి రోగులను బయటకు పంపడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే పిల్లర్ నెంబర్ 68 సమీపంలో ఉన్న అంకుర ఆస్పత్రిలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ క్రమంలో మంటలు పదో అంతస్తు నుంచి ఐదో అంతస్తుకు వ్యాపించాయి. పై అంతస్తులో పెద్దఎత్తున మంటలు ఉండటంతో నిప్పు రవ్వలు గాల్లో ఎగురుతూ కిందకు పడ్డాయి. ఆస్పత్రిలో ఉన్న గర్భిణులు, చిన్నారులు భయాందోళనకు లోనయ్యారు. అయితే మంటలను గమనించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే



రోగులను బయటికి పంపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, జీహెచ్‌ఎంసి సిబ్బంది అక్కడకు చేరుకుని నాలుగు ఫైర్ ఇంజిన్ల సాయంతో గంటపాటు తీవ్రంగా శ్రమించి మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆస్పత్రి నేమ్ ...13లో

క్యాబ్ డ్రైవర్లకు టీహబ్ ద్వారా ప్రత్యేక యాప్

ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం

- గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ..: సీఎం రేవంత్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్ల (గిగ్ వర్కర్ల)కోసం రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ తీసుకురావడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. నాలుగు నెలల క్రితం స్విగ్గి డెలివరీ బాయ్‌ను కుక్క తరిమితే అతడు భవనంపై నుంచి పడి మతి చెందిన ఘటనలో కుటుంబం వివరాలను సేకరించి సీఎం సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి రూ. 2 లక్షలు అందించాలంటూ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా టీ హబ్ ద్వారా ప్రత్యేకంగా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన హామీనిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్ల సమస్యలను



తెలుసుకోవటానికి నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటుమని ...13లో

ఊర్లు విషమయం...

ఇథనాల్ కంపెనీ వ్యర్థాలతో పర్యావరణ విధ్వంసం

- నీరు, గాలి, భూమి సర్వం కాలుష్యమయం
- మూగజీవాల మృత్యువాత ... ప్రజలకు ప్రాణాంతక వ్యాధులు



ఆ ఊరిలో అడుగు పెట్టడానికి కొద్దిదూరం నుంచే ముక్కు మూసుకోవాలి. కండ్లు మంటలు పుడతాయి. నీటిలో కాళ్లు పెట్టినా, నీళ్లు ముట్టుకున్నా దద్దుర్లు వస్తుంటాయి. నీళ్లు తాగిన మూగజీవాలు బతికే అవకాశం తక్కువ. గాలి, నీరు, భూమి సమస్తం కాలుష్యమయమై పర్యావరణ దెబ్బతింటోంది. నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని చిత్తనూరు, జిన్నారం, ఎక్లాస్‌పూర్ గ్రామాల పరిస్థితి ఇది. ఇథనాల్ కంపెనీతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై చిత్తనూరు వాసులు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతాన్ని శనివారం నవతెలంగాణ సందర్శించింది. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం తప్ప వారి సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడం లేదని నవతెలంగాణకు చెప్పుకుని వాపోయారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి(పరిపూర్ణం)

ఇథనాల్ ఉత్పత్తి కొరకు కేంద్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామ సమీపాన రెండేండ్ల క్రితం 'జూరాల ఆర్గానిక్ ఫార్మా అండ్ ఇండస్ట్రీస్' పేరుతో ఇథనాల్ ఉత్పత్తి ఇండస్ట్రీని పెట్టడానికి అనుమతించింది. ఇథనాల్ ఇండస్ట్రీ పెట్టేందుకు మన్నెంవాగు చుట్టూ ఉన్న వరి పంట పండే భూములతో పాటు అసైన్డ్ భూములను సేకరించారు. అంతా కలిపి 480 ఎకరాల పంటభూములలో ఈ కంపెనీని పెట్టారు. చిత్తనూరు, జిన్నారం, ఎక్లాస్‌పూర్, పర్‌దీపూర్‌లోని 230 మంది రైతుల నుంచి పంటభూములను కంపెనీ యాజమాన్యం సేకరించింది. ఆధునిక వ్యవసాయం కోసం భూములు కొనుగోలు చేస్తున్నాం.. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వచ్చేవిధంగా పంటలు సాగు




చేస్తాం. ఆధునిక వ్యవసాయం పట్ల అవగాహన పెరగడంతోపాటు రైతు కూలీలకు ఉపాధి లభిస్తుందంటూ తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉండడంతో రైతులు తమ భూములు అందజేశారు. పెట్రోల్, డీజిల్ తయారీ కోసం ఉపయోగించే లిక్విడ్‌ను ఇథనాల్ కంపెనీలో తయారు చేస్తున్నారు. ఈ కంపెనీకి ప్రతిరోజు 18 లక్షల కిలోల బియ్యం, 24 లక్షల లీటర్ల నీటిని వాడతారు. ఫలితంగా ప్రజలకు భూమి కొరతతో పాటు, నీటికొరత కూడా ఎదురవుతోంది. పైగా మొత్తం పర్యావరణం దెబ్బతిని జీవనమే కష్టమవుతోంది. నిబంధనలను కంపెనీ బేఖాతరు చేసింది. వ్యర్థాలను తగుల బెట్టాల్సిన యాజమాన్యం ఖాళీ ప్రదేశాల్లో పడేయటం, వాగులో కలపడంతో ఆ ప్రాంతమంతా విషతుల్యంగా మారింది. మొదట జీరో కాలుష్యమని చెప్పి ఇప్పుడు 100 శాతం కాలుష్యమయం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు..

30 కిలోమీటర్ల మేర ప్రభావం

ఈ కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం చుట్టూ 30 కిలోమీటర్ల వరకు ప్రభావం చూపుతోంది. మరికల్ నుంచి ...13లో

> "మా కుమారుడు చరణ్ గ్రామ సమీపంలో ఉండే మన్నెవాగులో ఈత కొట్టడానికి పోయాడు. ఈ వాగులోకి ఇథనాల్ కంపెనీకి చెందిన కాలుష్యం నీరు వస్తుందని తెలియదు. స్నానం చేసి ఇంటికి రాగానే పెయ్యి అంతా బొగ్గలు పుట్టాయి. కండ్లు బైర్లు కమ్మాయి. చేతిలో చిల్లి గవ్వ లేకుంటే మా ఊరి సంఘం వాళ్ల సహకారంతో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తీసుకెళ్లాం. అక్కడ పట్టకుంటే హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి పోయాం. వేలల్లో ఖర్చు అయ్యింది. కంపెనీ నుంచి ఏమాత్రం సహకారం లేదు."
> తొద్ద అంజనేయులు ,చిత్తనూరు





> "మా గొంతులు పట్టుకుపోతున్నాయి. ఇక్కడి గాలి పీలిస్తే... మాకు అంతులేని రోగాలు వస్తున్నాయి. ఇక్కడి నీరు సైతం విషతుల్యంగా మారింది. వాగులు, చెరువుల నీళ్లు తాగిన మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. గతంలో పదుల సంఖ్యలో గొర్రెలు, గేదెలు చనిపోయాయి. మన్నెవాగులో వదలిన చేపలు క్వింటాళ్ల కొద్ది చనిపోయాయి. ఇప్పుడా కంపెనీ తొలగించకపోతే మేము గ్రామాన్ని ఖాళీ చేయాల్సి వస్తోంది"
> చింతలయ్య ,చిత్తనూరు గ్రామ యువక మండలి

ముగిసిన రాష్ట్రపతి శీతాకాలం విడిది

- ఢిల్లీకి ప్రయాణం
- హకీంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన సీఎం, గవర్నర్, మంత్రులు

13లో..



కేయూలో ర్యాగింగ్!

81 మంది విద్యార్థినుల సస్పెన్షన్

- జువాలజీ విభాగంలో వెలుగులోకి..
- ఆ విభాగం సీనియర్ విద్యార్థినులపైనా వేటు!
- జాడలేని యాంటీ ర్యాగింగ్ కమిటీల ఏర్పాటు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ క్యాంపస్ కాకతీయ యూనివర్సిటీలోని మహిళా హాస్టల్‌లో ర్యాగింగ్ కొద్ది రోజులుగా చాపకింద నీరులా సాగుతోంది. కామర్స్ విభాగంలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై విచారణ సాగుతుండగానే జువాలజీ విభాగంలోనూ సీనియర్లు జూనియర్లను వేధించినట్టు గురువారం వెలుగులోకి వచ్చింది. ఈనెల 18న కామర్స్ విభాగం సీనియర్ విద్యార్థినులు హాస్టల్లో జూనియర్లను ర్యాగింగ్ చేసినట్టు ఓ బాధిత విద్యార్థిని బయటికి చెప్పడంతో విచారణ జరిపిన ప్రొఫెసర్ల బృందం రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుకు నివేదిక సమర్పించింది. దీంతో ఆయన ఆదేశాల మేరకు 81 మంది సీనియర్ విద్యార్థినులను వారం రోజులపాటు హాస్టల్ నుంచి సస్పెండ్ చేశారు. ఆయా విద్యార్థినులకు సమాచారం కూడా ఇచ్చామని హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య తెలిపారు.

జువాలజీ సీనియర్ విద్యార్థినులు 25 మందికి పైగా..

మహిళా హాస్టల్‌లోని జువాలజీ విభాగం సీనియర్లు.. జూనియర్లను ర్యాగింగ్ చేసినట్టు తాజాగా ఆ విభాగాధిపతి ...13లో

బీమా పత్రాలు ఇవ్వండి

• ఉద్యోగ, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా (టీఎస్‌జీఎల్‌ఐ) పాలసీదారులైన ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అర్హత ధృవీకరణ పత్రాలను సమర్పించాలని ఆ సంస్థ సంచాలకులు వీ శ్రీనివాస్ కోరారు. ఈ పత్రాలు సమర్పించిన వారికే బీమా రిస్క్ కవరేజ్ ఉంటుందని తెలిపారు. ప్రతినెలా జీతంలో బీమా ప్రీమియం కట్ అయినా, ధృవపత్రాలు సమర్పించకపోవడం వల్ల ఇప్పటికీ పాలసీలు పొందలేదనీ, అలాంటి వారు అన్ని రకాల బీమా ప్రయోజనాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. దీనిపై డీడీఓలు చొరవ తీసుకుని, ప్రతిపాదన పత్రాలను జిల్లా బీమా కార్యాలయాల్లో సమర్పించి, పాలసీలు పొంది, ఆ నెంబర్లను సమగ్ర ఆర్థిక నిర్వహణ, సమాచార విధానం (ఐఎఫ్ఎమ్ఐఎస్) పోర్టల్‌లోని ఉద్యోగుల మాస్టర్ జాబితాలో అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. అలా చేయని పక్షంలో వారి నెలవారీ ప్రీమియం మొత్తాలు అనామతు ఖాతాల్లోకి వెళ్లే అవకాశం ఉంటుందనీ, బీమా కవరేజ్ వర్తించదని స్పష్టంచేశారు.

ఆర్మీ పబ్లిక్ స్కూల్ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఆర్‌కె పురంలో ఉన్న ఆర్మీ పబ్లిక్ స్కూల్ 24వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బ్రిగ్ హాజరయ్యారు. ఏవోసీ సెంటర్ కమాండెంట్, పాఠశాల చైర్మెన్ ఏఏ దేశ్‌పాండే మాట్లాడుతూ క్రీడలను ఆదరించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. క్రీడా విజయాలను సంబరాలు చేసుకోవాలని కోరారు. విద్యార్థినుల ఆహుతి నృత్యం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ అర్చనరాయ్ వార్షిక నివేదికను సమర్పించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులను ముఖ్యఅతిథి అభినందించారు.

ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లు రద్దు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిర్వహణ కారణాలతో ఈనెల 24వ తేదీ ఆదివారం 29 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ఉందానగర్-లింగంపల్లి, సికింద్రాబాద్- ఉందానగర్, ఫలక్‌నుమా-లింగంపల్లి, రామచంద్రాపురం- ఫలక్‌నుమా, హైదరాబాద్- లింగంపల్లి, మేడ్చల్-సికింద్రాబాద్ రూట్లలోని ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను రద్దు చేశారు. వీటి రద్దుకు పూర్తి కారణాలను రైల్వే శాఖ వెల్లడించలేదు. కేవలం నిర్వహణ కారణాల వల్లే రద్దు చేస్తున్నట్టు పేర్కొంది.

తిరుపతి, కాకినాడకు ప్రత్యేకరైళ్లు

ఈనెల 27 నుంచి 29వ తేదీ మధ్య ఆరు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ కేంద్రంగా నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే శనివారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్-తిరుపతి, తిరుపతి- హైదరాబాద్, హైదరాబాద్-కాకినాడ టౌన్, కాకినాడ టౌన్-హైదరాబాద్ మధ్య ఈ ఆరు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని పేర్కొన్నారు.వీటిలో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు.

వరద బాధితులకు సీపీఐ(ఎం) చేయూత

చెన్నయ్ : తమిళనాడులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెను నష్టం వాటిల్లింది. ప్రధానంగా చెన్నయ్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు అతలకుతలమయ్యాయి. నీటి ముంపుతో ప్రజలు సర్వం వదిలేసి కట్టుబట్టలతో వీధిన పడిన పరిస్థితులు కనిపించింది. ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు సహాయక కార్యక్రమాల్లో విస్తృత సేవలందించిన సీపీఐ(ఎం) కార్యకర్తలు, ఇప్పుడు నీటి ముంపు తొలగిన నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో కృషి చేస్తున్నారు. ఒక నెలకు సరిపడేలా బియ్యం, కారం మసాలాలు, ఇతర నిత్యావసరాల సరుకుల యూనిట్లను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. తిరునెల్వేలి జిల్లాలో వరదల కారణంగా నీట మునిగిన పైర్లను సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె బాలకృష్ణన్, జిల్లా కార్యదర్శి కె శ్రీరాంతో కూడిన బృందం పరిశీలించింది. బాధితులను ఆదకునేందుకు నిత్యావసరాల కిట్ల పంపిణీ కార్యక్రమంలోనూ ఈ బృందం పాల్గొన్నది.



ఆర్థిక సమాఖ్య వ్యవస్థను కేంద్రం ఉల్లంఘించడంపై

సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

నవ కేరళ సదస్సు ముగింపులో కేరళ సీఎం

• రాష్ట్రాన్ని కేంద్రం ఆర్థికంగా అణిచివేస్తుందని విమర్శ

తిరువనంతపురం : ఆర్థిక సమాఖ్య వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం అతిక్రమిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం ప్రకటించారు. తిరువనంతపురంలో నవకేరళ సదస్సు ముగింపు కార్యక్రమంలో విజయన్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళను ఆర్థికంగా అణిచివేస్తుందని విమర్శించారు. కేంద్రం నుంచి ఇంకా రూ 64 వేల కోట్ల బకాయిలు రావాల్సిఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. కేరళకు జిఎస్‌టి పరిహారాన్ని కేంద్రం నిలిపివేసిందని, రెవెన్యూ లోటు గ్రాంట్‌ను తగ్గించిందని, రాష్ట్ర రుణ పరిమితిని తగ్గించిందని విజయన్ తెలిపారు. అలాగే విభజన పూల్ నుంచి కేరళ ఆదాయ వాటాను తగ్గించిందని చెప్పారు. కేరళలో మెగా ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల్లో కేంద్రం తన వాటాను నిలిపివేసుకుందని తెలిపారు. కేంద్రం ఇలాంటి ఆర్థిక ఆంక్షలను విధించడం వలన రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేయడానికి కష్టపడుతున్నామని, 62 లక్షల మంది లబ్ధిదారులకు సంక్షేమ పించన్లు సత్వరమే చెల్లించాలని విజయన్ చెప్పారు. సమాఖ్య సూత్రాలను గౌరవించకుండా కేంద్రం చేస్తున్న సిగ్గులేని తిరస్కారాన్ని 36 రోజుల పాటు సాగిన నవకేరళ సదస్సు ద్వారా ప్రజలకు వెల్లడించామని తెలిపారు. రైట్‌వింగ్ కార్పొరేట్ మీడియా ప్రచారం చేస్తున్న అబద్ధాల పొగను చెదరగొట్టడానికి, రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడానికి నవకేరళ సదస్సు దోహద పడిందని అన్నారు. 140 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా నవ కేరళ సదస్సు యాత్ర సాగిందని చెప్పారు. కేరళను నాలెడ్జ్ ఎకానమీగా మార్చాలనే తమ ప్రభుత్వ ఆకాంక్షకు ప్రజల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. 'కేరళకు రాబడి వాటాను తిరస్కరించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి అబద్ధాలు చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ పించన్లు, ఇతర సామాజిక భద్రతా కార్యక్రమాలే కారణమని కేంద్ర మంత్రి బురదజల్లుతున్నారు' అని విజయన్ విమర్శించారు. కేరళ క్యాబినేట్ మంత్రులు నిర్వహించిన నవ కేరళ సదస్సు అనే బస్సు యాత్ర మంజేశ్వరంలో ప్రారంభమయింది.

కాంగ్రెస్ రాష్ట్ర అదనపు ఇంచార్జిగా దీపదాస్ మున్షి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఒకే దఫాలో 20 రాష్ట్రాల ఇన్‌చార్జీలను మార్చింది. రాష్ట్ర కాంగ్రెస్ అదనపు ఇన్‌చార్జిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపదాస్ మున్షిని ఆ పార్టీ నియమించింది. ఇప్పటివరకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో ఆమెను నియమించింది. ఆయన్ను గోవా, డామన్, డయ్యూ మరియు దాద్రా నగర్ హవేలి ప్రాంతాలకు ఇంచార్జిగా నియమించింది. ఈ సందర్భంగా నూతన ఇంచార్జికి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగల మహేష్ శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసీసీ ముఖ్య అబ్జర్వర్‌గా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీని అధికారంలో తీసుకురావడానికి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కు నూతన ఇంచార్జిగా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆమె దిశా నిర్దేశంలో మెజార్టీ పార్లమెంట్ స్థానాలు సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆస్పత్రిలో అగ్ని ప్రమాదంపై విచారణ

మంత్రి దామోదర ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో అంకుర ఆస్పత్రి లో జరిగిన అగ్నిప్రమాదంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు.

ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ లను విచారణకు ఆదేశించారు.

లైంగికదాడి కేసులో 25 ఏండ్ల జైలు

బీజేపీ ఎమ్మెల్యేపై అనర్హత

లక్నో : బాలికపై లైంగికదాడి కేసులో 25 ఏండ్లు కఠిన కారాగార శిక్షకు గురైన ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ఎమ్మెల్యే రాందులర్ గోండ్‌పై అనర్హత వేటు పడింది. ఎనిమిదేండ్ల క్రితం నాటి కేసులో దుద్ధి నియోజకవర్గం ఎమ్మెల్యే గోండ్‌ను సోన్‌భద్రలోని ప్రత్యేక కోర్టు ఈ నెల 12న దోషిగా నిర్ధారించింది. మూడు రోజుల తరువాత శిక్షను ఖరారు చేసింది. గోండుకు 25 ఏండ్ల జైలు శిక్ష, రూ 10 లక్షల జరిమానాను జడ్జి అహ్సాన్ ఉల్లా ఖాన్ విధించారు. జరిమానాను ఇప్పుడు వివాహిత అయిన బాధితురాలికి అందచేయాలని జడ్జి ఆదేశించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష విధించబడిన చట్టసభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారనే సంగతి తెలిసిందే.

ఈ ఘటన 2014లో జరగ్గా.. లైంగికదాడి బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో గోండ్‌పై ఐపీసీ సెక్షన్లు 376 (రేప్), 506 (నేరమైన బెదిరింపులకు శిక్ష)తోనూ అలాగే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోస్కో) చట్టంలోని నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసారు. ఈ సమయంలో గోండ్ ఎమ్మెల్యేగా లేరు, అయితే ఆయన భార్య గ్రామ ప్రధాన్‌గా ఉన్నారు. పోక్సో చట్టం ప్రచారం ఈ కేసు విచారణ ప్రారంభమైంది. అయితే తరువాత గోండ్ ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో ఎంపీ, ఎమ్మెల్యేల కోర్టుకు బదిలీ చేశారు.

కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకూ వేర్వేరు కేసుల్లో దోషులుగా కొంత మంది చట్టసభ సభ్యులపై అనర్హత వేటు పడింది. అక్టోబర్ 2022లో సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే (రాంపూర్ సదర్ సీటు) ఆజం ఖాన్, బీజేపీ ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ సైనీ (ఖటౌలీ ఎమ్మెల్యే)ను అనర్హులుగా ప్రకటించారు. 2019 విద్వేష ప్రసంగం కేసులో మూడేళ్ల శిక్ష పడిన తర్వాత ఖాన్‌పై, 2013 ముజఫర్‌నగర్ అల్లర్ల కేసులో సైనీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన తర్వాత అనర్హులుగా ప్రకటించారు. రేప్ కేసులో దోషిగా నిర్ధారణ కావడంతో ఉన్నావ్ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌పై ఫిబ్రవరి 2020లో అనర్హత వేటు వేశారు. డిసెంబర్ 31, 2007న రాంపూర్‌లో సిఆర్‌పిఎఫ్ శిబిరంపై దాడి కేసులో సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే ఆజం ఖాన్ కుమారుడు అబ్దుల్లా ఆజం ఖాన్‌పై ఈ ఏడాది ఫిబ్రవరిలో అనర్హత వేటు వేశారు.

ఎర్త్ ప్రాసెసింగ్ టెక్నాలజీల ఎగుమతులపై చైనా నిషేధం

బీజింగ్ : అరుదైన భూ ప్రాసెసింగ్ సాంకేతికతల ఎగుమతులను చైనా నిషేధించింది. అరుదైన నేలలను ప్రాసెస్ చేయడంలో ప్రపంచంలోనే అగ్ర స్థానంలో వున్న చైనా వ్యూహాత్మక ఖనిజాలను వేరు చేసి, వెలికి తీసే సాంకేతికతను ఎగుమతి చేయడాన్ని నిషేధించింది. జాతీయ భద్రతకు కీలకంగా భావించే సాంకేతికతల జాబితాను చైనా ప్రక్షాళన చేసింది. ఈ జాబితాలోకి ఎర్త్ ప్రాసెసింగ్ టెక్నాలజీని చేర్చేందుకు ప్రజాభిప్రాయాన్ని గత డిసెంబరులోనే చైనా వాణిజ్య శాఖ కోరింది. అరుదైన భూ లోహాలు, మిశ్రమ పదార్థాల ఉత్పత్తి సాంకేతికత ఎగుమతిని కూడా నిషేధించింది. శుద్ధి చేయబడిన అరుదైన భూ ఖనిజాల ఉత్పత్తిలో దాదాపు 90శాతం వాటాను కలిగిన చైనా నుండి అరుదైన ఖనిజాలను కొనుగోలు చేయరాదని యూరప్, అమెరికా నిర్ణయించడంతో పై చర్య తీసుకోవడం అవసరమైంది. వ్యూహాత్మక ఖనిజాలను శుద్ధి చేసి, వెలికితీసే ప్రక్రియలో చైనా ప్రధాన పాత్ర పోషిస్తోంది.

52శాతం పెరిగిన కోవిడ్ కొత్త కేసులు

డబ్ల్యూహెచ్ఓ వెల్లడి

న్యూఢిల్లీ : గత నెల రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొత్త కోవిడ్ కేసుల సంఖ్య 52శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వెల్లడించింది. 8,50,000కు పైగా కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే, గత 28 రోజుల కాలంతో పోలిస్తే, కొత్త మరణాల సంఖ్య 8శాతం తగ్గింది. 3వేల మంది ఈ కాలంలో మరణించారని డబ్ల్యూహెచ్ఓ తన తాజా ప్రకటనలో తెలిపింది. కోవిడ్ మొదటిసారి తలెత్తినప్పటి నుండి తాజాగా డిసెంబరు 17 వరకు 77.2 కోట్ల మందికి కోవిడ్ వచ్చింది. దాదాపు 7కోట్ల మరణాలు సంభవించాయి. 118000 మంది ఆస్పత్రి పాలయ్యారని, 1600కి పైగా ఐసియులు ఏర్పాటు చేశారని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. అంటే ప్రపంచవ్యాప్తంగా వరుసగా 23, 51 శాతం కేసులు పెరిగాయని తెలిపింది. అయితే ప్రస్తుతం వేస్తున్న వ్యాక్సిన్లు అన్ని రకాల తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తున్నాయని ఆ ప్రకటన తెలిపింది. కోవిడ్ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా ఫ్లూ, ఆర్ఎస్‌వి, పిల్లల్లో చిన్నతనంలో వచ్చే న్యుమోనియా వంటి వ్యాధులు బాగా పెరుగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో వున్న సాధనాలను ఉపయోగించి ఇన్ఫెక్షన్లు, తీవ్ర వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డబ్ల్యూహెచ్ఓ ఆదేశించింది.

సూడాన్‌లో విస్తరిస్తున్న హింస

• భద్రతా మండలి ఆందోళన

వాషింగ్టన్ : యుద్ధంతో అతలాకుతలమవుతున్న సూడాన్‌లో పెరుగుతున్న హింస పట్ల ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి శుక్రవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్‌లో ఘర్షణల కారణంగా ఇప్పటికే 70 లక్షల మంది ఇతర ప్రాంతాలకు తరలిపోయారని వార్తలందాయి. సూడాన్‌లో పౌరులపై దాడులను, ఘర్షణలు విస్తరించడాన్ని మండలి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంయుక్త ప్రకటన వెలువడింది. అంతర్గత నిర్వాసితులు, శరణార్థులు ఎక్కువగా నివసించే ప్రాంతాలకూ ఈ ఘర్షణలు విస్తరించడంపై ఆందోళన వెలిబుచ్చింది. సూడాన్‌లో మానవతా పరిస్థితులు దిగజారుతున్నాయని పేర్కొంది. అంతర్గతంగా 70 లక్షల మంది వారి ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోతుంటే మరో 15లక్షల మంది పొరుగు దేశాలకు తరలిపోతున్నారని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. ఏప్రిల్ 15న సూడాన్‌లో ఇరు పక్షాల మధ్య పోరు ప్రారంభమైంది. ఖార్టూమ్‌కు దక్షిణంగా 180కిలోమీటర్ల దూరంలోని వాద్ మదాని నగరం వేలాదిమంది నిర్వాసితులకు కేంద్రంగా వుండగా, ఇప్పుడు అక్కడ కూడా ఘర్షణలు చెలరేగడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇంకెవరైనా మిగిలారా?

ఆరెస్బీ



"ఏమ్‌రా పిలగా! మొకం గట్ల పెట్టినవ్?! " అంటూ సూటోకేస్ నెట్టుకుంటూ స్టైల్‌గా ఇంట్లో కొచ్చిన గిరీశం పలకరింపుతో ప్లగ్‌లో వేలు పెట్టిన కోతిలా అయిపోయాడు వెంకటేశం. గురువు గారి డ్రెస్ మారింది. పాతకాల పక్కచుట్ట 'హోల్డాల్' స్థానంలో ఆధునిక అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సూట్‌కేసొచ్చింది. పిలక కనపడని లెవెల్‌కి జుట్టు పెంచాడు. పెద్ద కుచ్చులుండే టోపీ పెట్టాడు. "ఓహ్! అందుకేనా తన తండ్రి, ఉరఫ్ నులక అగ్నిహోత్రావధాన్లు, ఈ తురకెవడోయ్ ?"అని గతంలో తనని అడిగింది? ఎదురెళ్లి కౌగిలించుకోవాలనుకున్నా ఏ మూల నుండైనా తండ్రి చూస్తే మైలబడ్డాననీ కొరతేస్తాడ"ని భయపడి వెనక్కి తగ్గాడు.

వెంకటేశం : " అదేమండీ! మీ డ్రెస్‌తో పాటు మాట కూడా మారిందేం?

గిరీశం : " మా నేస్తం పదకొండవ నిజాం సదరదాలత్ బావురల్లీ ఖాన్ ఇస్పహన్ జంగ్ బహద్దూర్ వారి సంస్థానంలో నాల్రోజులుంటే నీ భాషా కూడా అంతేనోయ్! మై డియర్ షేక్స్‌పియర్! అక్కడ ఏం మజా! ఏం మజా! అంటూ హైద్రాబాడ్ జ్ఞాపకాల్లోకి జారిపోయాడు గిరీశం.

వెంకటేశం :" మీరు మజా అంటే గుర్తుకొచ్చిందండోయ్! మీతో మధురవాణిని కూడా తీసికెళ్లారా ఏం? " అంటూ కొంటెగా నవ్వాడు వెంకటేశం!

గిరీశం : ఛీ.. ఛీ.. అక్కడ దాంతో పనేంటి? ఆ దివాణంలో దాని జేజెమ్మ ల్లాంటి వాళ్లు చానా మందే ఉన్నారు.

వెంకటేశం : ఫక్కున నవ్వి " అయితే జేజెమ్మల్తో కాలక్షేపం చేసొచ్చారా?" అనేశాడు.

గిరీశం : కొద్దిగా సర్దుకుని " నిన్ను సురేంద్ర నాథ్ బెనర్జీ అంతటి వాణ్ణి చేద్దామనుకుంటే... నువ్విక్కడే ఆగిపోయావ్ ! జ్ఞానం లేకపోతే పాయే, కనీసం లోకజ్ఞానం కూడా వంట బట్టించుకోవట్లే!" అంటూ విసుక్కున్నాడు. ఈ లోపు అగ్నిహోత్రావధాన్లు పైపంచతో మూతి తుడుచుకుంటూ వంటింట్లోంచి బయటికొచ్చి భార్యతో " ఇంకేమైనా మిగిలుందా?" అని పెద్ద గావుకేక పెట్టాడు. కొద్దిగా మాసిన తెల్లగడ్డం, కొంత పొట్ట, 56 కాకపోయిన ఏ 50/52 అంగుళాల ఛాతి, దాదాపు అదే ఎత్తు, గిరీశం మనుసులో వేరే బొమ్మ మెదిలింది. పైనా కిందా కలిపి, అంటే ఎగువ, దిగువ సభల్లో కలిపి మొన్నటికి 146 మందిని రోడ్లోకి నెట్టేశారు. వాండ్లు సభామర్యాదను కించపరచలే! మరే పాపమూ చేయలే. అధికార పార్టీ పార్లమెంటు సభ్యుడిచ్చిన పాస్‌తో కొందరు యువకులు లోనికి ప్రవేశించి ఏదో రంగుగ్యాసు లోనికి వదిలారు. అది విషవాయువైతే తమ పరిస్థితి ఏంగానని వారి ఆందోళన. దీనిపై గృహమంత్రి ప్రకటన ఇవ్వాలన్నారు ముందు. ఆయన రాజీనామా చేయాలన్నారు కొందరు. ప్రజాస్వామ్యంలో ఆ విధంగా చేయడంలో పాపం ! వారికి ఏ తప్పు కనపడలేదు. ప్రజాస్వామ్యంపై ప్రపంచానికి బోధించే 'తండ్రి'కి కోపం వచ్చింది. ధిక్కారమున్ సైతునే అన్నాడు. 146 మందీ విసిరి వేయబడ్డారు.



" మొన్న మీరు పిలిపించి కౌగిలించుకున్న 'మన దశమగ్రహం' రిషి సునాక్ ఒకే టర్మ్‌లో బోరిస్ జాన్సన్ రాజీనామా చేస్తే, ఆ తర్వాత పీఠమెక్కిన లిజ్ ట్రస్ నలభై అయిదు రోజులకే దిగిపోతే ఆ తర్వాత సింహాసనాధీశుడైన వాడే భారతీయ సంతతివాడైన రిషి సునాక్. నవగ్రహాలు చాలా మందికి తెల్సు. వాటిని దాటితే ఈ దశమ గ్రహం! అల్లుడ్ని దశమ గ్రహమంటారు లేండి. బహుశా అత్తగారింటి వాళ్ల జోకై ఉండచ్చు. 'మన' ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అల్లుడు కావడం వల్ల 'మన దశమగ్రహమైనాడు. ధరలు తగ్గించలేకపోతే , డాలర్‌తో స్టెర్లింగ్ రేటు పెరిగిపోయినందుకు దిగిపోయిన ప్రధానులు వాళ్లు. ప్రజాస్వామ్యంలో ఇటువంటివి ఉంటాయి. ప్రతి ఏడాదీ ఆ ఇరవై దేశాల్లో ఏదో ఒక చోట 'జి-20' దేశాల మీటింగు జరుగుతుంది. మొన్న ఢిల్లీలో మాత్రం మోడీ విదేశాంగ మంత్రాంగం విజయమని దేశమంతా ప్రచారకాండ నడచింది! రిషి సునాక్ బ్రిటన్ ప్రధాని కావడం కూడా మోడీ విజయపరంపరలో అంతర్భాగం చేయనందుకు మోడీ అండ్ కోకు ధన్యవాదాలు చెప్పాల్సిందే!

" ఏమేవ్! అడిగేది వినపడుతోందా?" అన్న అగ్నిహోత్రావధాన్ల అరుపుతో గిరీశం ఈ లోకంలో కొచ్చాడు.

అప్పటికే సుబ్బి పెళ్లి విషయంలో మనస్తాపంతో కుమిలిపోతున్న వెంకమ్మ గారు " ఇంకా నేను మిగిలే ఉన్నాను. నన్ను తినండి!" అనే సరికి " నేనేమైనా నరమాంస భక్షకుణ్ణటే పాహి!" అన్నాడు.

" రెండు కౌరవ సంతానాలంతమంది మిగిలేవన్నారు" అంది ఆ ఇల్లాలు. వివాహ భోజనంబు పాటై పోయిన తర్వాత ఘటోత్కచుడు గిన్నెలు వెతుక్కున్నట్టు" ఇంకా ఇరవై ఒక్కమంది లెక్క తేలట్లే"దని ఒక ఉరుము ఉరిమాడు" అవి ఖాళీ చచ్చినాయి. నేనేమి చేయను" అంది వెంకమ్మ!

ఈ లోపు బుచ్చెమ్మ జోక్యం చేసుకుని " నాన్నా! నన్ను కూడా తిను!" అనింది బేలగా. "స్త్రీ హత్యలు చేస్తానటే వెధవ.. ఖానా ! అని పైకి లేచాడు.

బుచ్చెమ్మ ధైర్యం చేసి " పోనీ సుబ్బిని తినేయ్" అనింది. ' నాకు కన్యాశుల్కం రాకుండా చేయడానికే వీళ్లంతా పగబట్టినట్టున్నారు. స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః అన్నట్టు , ఆడదాని సలహాలు వినేంత చచ్చుదద్దమ్మననుకున్నావా? అంటూ ఆడాళ్ల నోరు లేవనీకుండా చేయాలి అనుకుంటూ తానే ఒకడుగు వెనక్కి తగ్గాడు.



ఆత్మహత్యల భారతం

- రోజుకు 30 మంది అన్నదాతల బలవన్మరణం
- మోడీ పాలన సాధించిన 'ఘనత'కు నిదర్శనం
- రైతుల ఉసురు తీస్తున్న ప్రభుత్వ విధానాలు
- నానాటికీ పెరుగుతున్న రుణభారం
- వ్యవసాయ పథకాలకు తగ్గుతున్న కేటాయింపులు

> 'మా వద్ద డబ్బు లేదు. అప్పు ఇచ్చిన వారు ఇంకెంత మాత్రం ఎదురు చూడబోమని చెప్పేశారు. మేము ఏం చేయాలి? మోడీ జీ...మీరు మీ గురించే ఆలోచిస్తున్నారు. మీరు పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలి. అందుకు గ్యారంటీ ఇవ్వాలి. అప్పు ఇచ్చిన వారు బెదిరిస్తున్నారు. సహకార సంఘం అధికారులేమో అవమానిస్తున్నారు. మేము న్యాయం కోసం ఎవరి దగ్గరికి వెళ్లాలి? మీరు ఎలాంటి చర్యలు తీసుకోనందునే నేను ఈ రోజు ఆత్మహత్య చేసుకుంటున్నాను'......మహారాష్ట్రలోని పూనే జిల్లాలో గత సంవత్సరం బలవన్మరణానికి పాల్పడిన దశరథ్ లక్ష్మణ్ కేదారి ఆఖరి మాటలివి.

న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ బలవంతంగా ప్రాణాలు తీసుకున్న 1,00,474 మంది రైతులలో కేదారి ఒకరు. అన్నదాతల ఆత్మ హత్యలకు సంబ ంధించిన గణాం కాలను ఇట ీవల జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్బీ) విడుదల చేసింది. దీని ప్రకారం గత తొమ్మిది సంవత్సరాలుగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

పట్టించుకోని మీడియా

అన్నదాత మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం అనేది సహజంగానే భావోద్వేగాలకు కారణమవుతుంది. అయితే దురదృష్టవశాత్తూ ఎన్సీఆర్బీ నివేదికను మీడియా ఎంతమాత్రం పట్టించుకోలేదు. వార్తా ఛానల్స్‌లో దీనిపై చర్చలు కూడా జరగలేదు. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2021లో 10,281 మంది అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు బలవన్మరణానికి పాల్పడితే 2022లో ఆ సంఖ్య 11,290కి పెరిగింది. మహారాష్ట్రలోని విదర్భ, మరట్వాడా ప్రాంతాలలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'జవాన్' రైతుల కడగండ్లను కళ్లకు కట్టినట్లు చూపింది. ఆ చిత్రంలో ఓ రైతు కుటుంబం పంట నష్టపోవడంతో అప్పు తీర్చలేకపోయింది. బ్యాంకుకు చెందిన రుణ వసూళ్ల ఏజెంట్లు ఆ కుటుంబాన్ని అనేక రకాలుగా వేధించారు. దీంతో చివరికి ఆ కుటుంబ యజమాని బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడు.

ఇవన్నీ కారణాలే

ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవడం, కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం, వ్యవసాయ రుణాలు తగ్గిపోవడం....ఇవన్నీ రైతుల ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుండి భారీ సబ్సిడీలు పొందుతూ విదేశాల నుండి ప్రవాహంగా వచ్చి పడుతున్న వ్యవసాయ దిగుమతులతో పోటీ పడడం అన్నదాతకు అసాధ్యమవుతోంది. ఉన్న కష్టాలు చాలవన్నట్లు వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చేసిన మోన్‌శాంటో వంటి బడా కంపెనీల గుత్తాధిపత్యం, జన్యుపరంగా అభివృద్ధి చేసిన ఖరీదైన విత్తనాలు , ఎరువులు, క్రిమి సంహారక మందులు పెట్టుబడి వ్యయాన్ని బాగా పెంచేశాయి. రైతులు అటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను, ఇటు మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో మూడున్నర లక్షల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి.

పెరుగుతున్న రుణభారం

ఎన్నికల ప్రచార సందర్భంగా మోడీ అన్నదాతలపై అంతులేని ప్రేమ కురిపించారు. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని రైతులు ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల బలవన్మరణాలు ఎలుగెత్తి చాటుతున్నాయి. దేశంలో అప్పులపాలైన రైతుల సంఖ్య 2013లో 52% ఉంటే 2019 నాటికి 50.2%కి తగ్గిందని ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. అయితే వాస్తవానికి అదే కాలంలో రుణ ఊబిలో కూరుకుపోయిన అన్నదాతల సంఖ్య 9.02 కోట్ల నుండి 9.30 కోట్లకు పెరిగింది. అంతేకాదు...సగటు రుణభారం 1.6 రెట్లు పెరిగింది. ఫలితంగా అన్నదాతలు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.

నీరుకారుతున్న పథకాలు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అండ్ ది ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (ఎంఐఎస్-పీఎస్ఎస్), ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) వంటి కీలక వ్యవసాయ పథకాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. పీఎంఎఫ్‌బీవై పథకానికి కేటాయింపులు పెరుగుతూ 2022-23 బడ్జెట్ అంచనాలలో రూ.15,550 కోట్లకు చేరాయి. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటున్న రైతుల సంఖ్య కూడా పెరుగుతోంది. 2022-23 రబీ సీజన్‌లో 4.35 కోట్లు, 2023 ఖరీఫ్‌లో 6.89 కోట్ల మంది రైతులు దరఖాస్తు చేశారు. అయితే చెల్లింపులు మాత్రం చాలా తక్కువగా జరిగాయి. 2022-23 రబీ సీజన్‌లో 7.8 లక్షల మంది రైతులకు రూ.3,878 కోట్లు చెల్లించారు. ఈ నేపథ్యంలో పథకం సమర్థత ప్రశ్నార్థకమవుతోంది.

పీఎం-కిసాన్‌కు 2022-23 బడ్జెట్ అంచనాలలో కేటాయింపులు రూ.68,000 కోట్లకు చేరాయి. అయితే ఈ పథకం భూమి ఉన్న రైతులకే తప్ప భూమి లేని వ్యవసాయ కార్మికుల అవసరాలు తీర్చలేకపోతోంది. వాస్తవానికి మన దేశంలో 2019 నుండి వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఎన్సీఆర్బీ నివేదిక చెబుతోంది. స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ఎంఎస్‌పీలను నిర్ణయిస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు.

ఉత్తుత్తి హామీలు, విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు...ఇవన్నీ దేశంలోని అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి నెడుతున్నాయి. వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం నిర్లక్ష్యం చేస్తుండడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వాతావరణ సంక్షోభం కూడా రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తీవ్రమైన వడగాల్పుల కారణంగా పంట నష్టం జరుగుతోంది. దిగుబడులు పడిపోతున్నాయి. ఆర్థిక భారంపై అలుపెరుగని పోరాటం చేయాల్సి రావడం, అనిశ్చిత పరిస్థితులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరగడం...ఇవన్నీ మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా రైతును మరింత కుంగదీస్తున్నాయి. రైతులను ఆత్మహత్యల బారి నుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమస్యకు మూల కారణాన్ని అన్వేషించి, దానిని పరిష్కరించడానికి బదులు ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపై పూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

తగ్గుతున్న కేటాయింపులు

మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ వ్యయంలో వ్యవసాయ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. ఇక రైతు సంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర లేదు. 2014-15 నుండి 2021-22 వరకూ దేశంలో వాస్తవ వేతనాల వృద్ధి రేటు (వ్యవసాయ కార్మికులతో కలిపి) 1% కంటే తక్కువగా ఉండడం గమనార్హం. ఇక గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయింపులు కూడా తగ్గిపోతున్నాయి. 2014-15 బడ్జెట్‌లో ఈ పథకానికి 1.85% నిధులు కేటాయిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయింపులు 1.33%కి తగ్గాయి. ఈ ఏడాది రూ.60,000 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కంటే కేటాయింపులు 33% తగ్గిపోయాయి. మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198% మాత్రమే. ఏటా 100 రోజుల ఉపాధి కల్పించాలన్న లక్ష్యం కూడా నీరుకారిపోతోంది.

బీఆర్ఎస్‌కు డీసీసీబీ చైర్మెన్ రాజీనామా

- త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌కు పెద్ద షాక్ తగిలింది. ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో తన అనుచరులు, అభిమానులతో కలిసి చర్చించిన తర్వాత ఏ పార్టీలో చేరబోయేది నిర్ణయం తీసుకుంటానన్నారు. మూడ్రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరానని, పదేండ్లపాటు పార్టీ కోసం పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నన్ని రోజులు తనకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి జోగు రామన్న తనకు అన్నలాగా తోడున్నారని చెప్పారు. అయితే, భోజారెడ్డి బాటలోనే మరికొందరు కీలక నాయకులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ప్రచారం సాగుతోంది.

భద్రాచలంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

- రామయ్యను దర్శించుకున్న వేలాది మంది



నవతెలంగాణ- భద్రాచలం రూరల్

ముక్కోటి ఏకాదశి పర్వదినాన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో ఉత్తర ద్వారం గుండా సీతారామచంద్ర స్వామి దర్శనం కల్పించారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి మిధున స్టేడియం వద్ద సందర్శకులు వేల సంఖ్యలో రామయ్య దర్శనం కోసం నిరీక్షించారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఉత్తర ద్వారం వద్దకు ఉత్సవ మూర్తులను తరలించిన ఆస్థాన అర్చకులు సీతారామచంద్ర స్వామి వారిని పసిడి హారాలతోపాటు తీరొక్క పువ్వులతో అలంకరించి, ఐదు గంటల సమయంలో సందర్శకులకు దర్శనం కల్పించారు. వేల సంఖ్యలో వచ్చిన జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ట బందోబస్తు నిర్వహించారు. ముందుగా పాసులు పొందిన యాత్రికులకు కేటాయించిన సెల్లార్‌లోకి పంపిన అధికారులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ నియంత్రించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల వారు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లను అందించారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన చరిత్రలో కల్యాణ మహోత్సవం తర్వాత అత్యంత ప్రాధాన్యత గల ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతం కావడంతో అధికారులు, దేవస్థానం సిబ్బంది, పోలీస్ శాఖ వారు ఊపిరి పీల్చుకున్నారు.

30న జాతీయ లోక్ అదాలత్..

తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ న్యాయ సేవా సంస్థ సూచనల మేరకు రాష్ట్రంలో ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్టు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని స్థాయిల కోర్టుల్లో అదాలత్ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. వ్యాజ్యాలకు సంబంధించి సామరస్య పూర్వక పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉచితంగా ఈ సేవలను అందించనున్నట్టు పేర్కొన్నారు.

పత్తి రైతులను మోసం చేసిన కేంద్రం

- సీజన్ మధ్యలో మద్దతు ధరలో రూ.వంద తగ్గింపు
- ఆన్‌లైన్ ఇబ్బందులు తొలగించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



నవతెలంగాణ-ఖమ్మం

దిగుబడి తగ్గి, గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న పత్తి రైతులను ఆదుకోవాల్సిన సమయంలో కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖరీఫ్ సీజన్‌కి ప్రకటించిన మద్దతు ధర 7020 రూపాయలలో రూ.100 కోత పెట్టిందని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు శనివారం ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను, రైతుల ఇండ్ల పత్తి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. 2021 వ్యవసాయ సీజన్‌లో బహిరంగ మార్కెట్లో పత్తి క్వింటాకు ధర 13 వేల రూపాయలు ఉండేదని, 2022, 2023 వరుస వ్యవసాయ సీజన్లలో 7వేల రూపాయలలోపు మాత్రమే ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ సీజన్ పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు మూడ్రోజుల కిందటి వరకు రూ.7020 చెల్లించి.. ఇప్పుడు రూ.6900 ధర ఉన్నట్టు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశీయ పత్తి కంటే విదేశీ దిగుమతులపై భారతీయ వస్త్ర పరిశ్రమ ఆధారపడేలా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు.

తీవ్ర వర్షాభావ పరిస్థితులతోపాటు గులాబీ పురుగు ప్రభావంతో పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు కష్టంలో ఉన్న నేపథ్యంలో గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పంట ఆన్‌లైన్‌లో నమోదు కాని రైతులు పత్తి అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రసాద్, ముదిగొండ మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు, కార్యదర్శి, కోలేటి ఉంపేదర్, చిరుమర్రి ఎంపీటీసీ అరుణ తదితరులు ఉన్నారు.

రాజీ పడకుండా ఇండ్ల నిర్మాణం

- 27న ప్రజలకు తీపి కబురు
- ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తాం
- ఆదర్శ కాలనీ సత్వరమే పూర్తి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ- హుజూర్‌నగర్ రూరల్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజీ పడకుండా ప్రభుత్వం పారదర్శకతతో నిరుపేదలకు అందజేస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రామస్వామి గుట్ట వద్ద ఆదర్శనగర్‌లో నిర్మించిన 2160 ఇందిరమ్మ ఇండ్లను శనివారం నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పొంగులేటి పరిశీలించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. 2013లో గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను 3 నెలల్లోపు అర్హులైన నిరుపేదలకు అందజేస్తామన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన 109 ఎకరాల భూమిలో దాదాపు రూ.20 కోట్లు రెవెన్యూ శాఖ ద్వారా చెల్లించి గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించినట్టు చెప్పారు. దాదాపు 70 శాతం పూర్తయిన పనులను గత ప్రభుత్వం పదేండ్లలో రూ.30 కోట్లు కేటాయించి పూర్తి చేయకపోవడం దుర్మార్గమైన చర్యగా భివర్ణించారు. పదేండ్లుగా నియోజకవర్గంలో 150 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మాత్రమే నిర్మించి.. వాటిని కూడా నిజమైన నిరుపేదలకు అందించలేదన్నారు. 77 ఎకరాలలో ఆదర్శ కాలనీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, 32 ఎకరాల ఖాళీ స్థలంలో అర్హులైన వారిని గుర్తించి ఇస్తామన్నారు. జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని, గజం భూమి కూడా వదలబోమని, ఆ భూములను అర్హులైన పేదలకు అందించి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పారు. ఈ నెల 27న ప్రజలకు తీపి కబురు ఉంటుందని, 6 గ్యారంటీలతోపాటు మ్యానిఫెస్టోలోని అన్ని అంశాలనూ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.

మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నీటిపారుదల రంగంలో పటిష్ట ప్రణాళికతో రైతులకు మెరుగైన నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని లిఫ్టులు, చెక్‌డ్యామ్‌లను పునరుద్ధరిస్తామని చెప్పారు. పీఆర్, ఆర్అండ్‌బీ శాఖల ద్వారా రోడ్ల మరమ్మతులు చేయడంతోపాటు కొత్త రోడ్లు వేయిస్తామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను సత్వరం మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. తదుపరి అన్ని శాఖల అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, వెంకటరెడ్డి, నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ రమేష్, హౌసింగ్ చీఫ్ ఇంజినీర్ ఈశ్వరయ్య, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఆర్డీఓ పీడీ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య, సీపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పీవీ తెలంగాణలో పుట్టడం గర్వకారణం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రధానిగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహనీయుడు పివి నరసింహారావు అని, అలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణలో పుట్టడం గర్వకారణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పీవీ కీలక భూమిక పోషించారని కొనియాడారు. పీవీ ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేలా భవిష్యత్ తరాలను నడిపించడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. శనివారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 19వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క... పీవీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'చిన్న నాటి నుంచే పీవీకి దేశం అంటే చాలా ప్రేమ. అనేక భాషలపై ఆయనకు మంచి పట్టుంది. ఉమ్మడి ఏపీ సీఎంగా భూసంస్కరణల విషయంలో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారు. పీవీ పాలనా దక్షత ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచింది. ఆయన పాలనా అనుభవం అందరికీ స్ఫూర్తిదాయకం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన్ రెసిడెంట్ కమిషనర్(ఆర్సీ) డా గౌరవ్ ఉప్పల్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి పర్వదినం..

స్వామివారి దర్శనం చేసుకున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లాలోనే అతి పురాతన వైష్ణవ ఆలయాల్లో ఒకటైన శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలదిగా భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



ఇది మనుస్మృతి ఆధారంగా సనాతన ధర్మాలోచనతో జరుగుతున్న పరిపాలన. ఇక్కడ సీతల అగ్ని ప్రవేశాలు, ద్రౌపతి వస్త్రాపహరణం, కుంతి విలాపాలు, అహల్య శాపగాథలు అన్నీ కొనసాగుతాయి. సహన శీలవతిగా నువ్వు భరించాలి! క్రీడలలోకి ప్రవేశించే అమ్మాయిలారా! అమ్మాయిల తల్లిదండ్రులారా ఇది మీకొక హెచ్చరిక. బ్రిజ్ భూషణ్ రెజ్లింగ్ సమాఖ్య పదవి నుంచి వైదొలగినా, అతని సహచరుడు సంజయ్‌సింగ్ ఇప్పుడు గెలిచాడు. గెలవగానే బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లి ఆశీర్వాదాలు పొందాడు. నీ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని హామీ కూడా ఇచ్చాడు. ఇక ఎంతో జాగ్రత్తగా వుండాలి మరి!

క్షమించు చెల్లీ!

సంపాదకీయం

క్షమించడమూ రాదా నీకు! క్షమించు. మా నేరాలను, ఘోరాలను, అఘాయిత్యాలను, అత్యాచారాలనూ అన్నీ క్షమించే గుణాన్ని, బలాన్ని కలిగుండాలి నువ్వు. ఎందుకంటే అవి రోజురోజుకూ పెరుగుతూనే వుంటాయి. అరికడతామని, బిడ్డను కాపాడతామని ఎన్ని నినాదాలతో కూడిన హామీలనిచ్చినా... అవన్నీ మంచిగ వినపడతాయని చెప్పినవే కానీ చేయటం కష్టమైన పని. అధినాయకులకు, అధికారానికి, చివరకు న్యాయవ్యవస్థకూ సాధ్యం కానిపని. అందుకే క్షమించాలి. క్షమించడమంటే, భరించాలి. భరించడమంటే ఏమిటో కూడా నీకు తెలుసు. నిష్క్రమించటమే కదా! నువ్విప్పుడు ఆ పనే చేశావు. ఇంకెందరు ఆ విధంగా చేయాలో, మీపై పెరుగుతున్న ఆ నేర జాబితా సంఖ్యలు తెలియజేస్తాయిలే. నువ్వు ఏడుస్తూ ఏడుస్తూ... ఈ దేశానికి గర్వకారణమయిన పతకం 'సాక్షి'గా నువు రక్షణగా వేసుకున్న బూట్లు, గ్లౌస్‌లు టేబుల్‌పై పెట్టి వెనుదిరగటం, ఇక ముందు రెజ్లింగ్‌ను కొనసాగించనని, వదిలేయటం మాక్కొంత సిగ్గుగా వున్నా, బాధనిపిస్తున్నా... నువ్వు క్షమించాలి!

ఒక ఏడాది క్రితం మిమ్మల్ని కాపాడుకుంటూ ప్రోత్సహించాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడే వేధింపులకు పాల్పడుతుంటే రోడ్డెక్కారు. చర్యలు తీసుకుంటామని హామీ మేరకే ఆందోళన విరమించారు. కానీ ఇప్పుడేమయింది. అతని చెప్పుచేతల కదలాడే వాన్ని తిరిగి అధ్యక్షునిగా గెలిపించారు. అతనేమో పార్లమెంటులో దర్జాగా కూర్చున్నాడు. ఏం చేస్తాం! ఓ నాప్రియమైన భారత పుత్రికా! సాక్షి మాలిక్, నీకు మద్దతుగా ఒకరో ఇద్దరో... రెజ్లర్ బజరంగ్ పునియా తన పద్మశ్రీ అవార్డును తిరిగి ఇచ్చేయటానికి ప్రధాని మోడీ ఇంటి ముందుకు వెళ్లవచ్చు. బాక్సర్ విజేందర్ లాంటివాళ్లు నీ పోరాటం న్యాయబద్ధమైనదని జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రపతి, ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండు చేయవచ్చు. అయినా నువ్విక చేసేదేమీ లేదు చెల్లీ! క్షమించాలి. నీకోసం గొంతులెత్తే వాళ్లు అందరూ ఇపుడు సభా బహిష్కారంలో వాళ్లూ రోడ్డునపడ్డారు. ప్రశ్నించే గొంతులేవీ సహించబడటం లేదు.

ఇది మనుస్మృతి ఆధారంగా సనాతన ధర్మాలోచనతో జరుగుతున్న పరిపాలన. ఇక్కడ సీతల అగ్ని ప్రవేశాలు, ద్రౌపతి వస్త్రాపహరణం, కుంతి విలాపాలు, అహల్య శాపగాథలు అన్నీ కొనసాగుతాయి. సహన శీలవతిగా నువ్వు భరించాలి! క్రీడలలోకి ప్రవేశించే అమ్మాయిలారా! అమ్మాయిల తల్లిదండ్రులారా ఇది మీకొక హెచ్చరిక. బ్రిజ్ భూషణ్ రెజ్లింగ్ సమాఖ్య పదవి నుంచి వైదొలగినా, అతని సహచరుడు సంజయ్‌సింగ్ ఇప్పుడు గెలిచాడు. గెలవగానే బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లి ఆశీర్వాదాలు పొందాడు. నీ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని హామీ కూడా ఇచ్చాడు. ఇక ఎంతో జాగ్రత్తగా వుండాలి మరి!

ఇది ఒక్క క్రీడాకారిణుల మీద జరుగుతున్న దాడి మాత్రమే కాదు తల్లీ. దేశంలో మహిళల మీద జరిగే నేరాలు 2016 నుండి 2021 వరకు 26.35 శాతం పెరిగాయి. ఇవన్నీ పోలీసులకు ఫిర్యాదు చేసినవి మాత్రమే. ఫిర్యాదు చెయ్యని నేరాలు ఇంకెన్నో వుంటాయి. తెలిసి జరిగిన నేరాల పైనే మనం చర్యలకు వెనకాడుతున్నాము. ఉన్నావ్ సంఘటనలో మనం ఏం న్యాయం చేశాం. కతువా ఘటనలో న్యాయం జరిగిందా? అంతెందుకు సామూహిక అత్యాచారానికి గురై 14 మంది కుటుంబ సభ్యులు హత్యకు గురయిన బిల్కిస్ బానో కేసులో దోషులకు క్షమాభిక్ష పెట్టిన ఉదార స్వభావపు నేతలున్న సమాజాన నువు ఎన్నింటికో సహించాలి. ఈ కేసు చాలా పాతది. తాజాగా చెబుతా విను. మొన్నటికి మొన్న న్యాయం అందించే న్యాయమూర్తికే మహిళయినందువల్ల వేధింపులు తప్పలేదు. న్యాయ దేవతే న్యాయంకోసం మొరపెట్టుకుంది. ఇక సామాన్యులదేముంది. ధర్మాలను వల్లిస్తాం. అధర్మంగా వ్యవహరిస్తాం. నీతిని పలుకుతాం. నినాదాలిస్తాం, ఆచరణ కష్టం కనుక వదిలేస్తాం. ఆడది ఆది పరాశక్తి. పూజగదిలోనే. అన్నింటినీ క్షమిస్తావా! కానీ, పోరాటం విరమించకు!

కేంద్రం పూర్తి పెత్తనంలోకి ఎన్నికల కమిషన్



తెలకపల్లి రవి

దేశంలో ప్రజాస్వామిక విలువలను వమ్ము చేయడమే గాక రాజ్యాంగ వ్యవస్థల మూలస్ఫూర్తిని కూడా దెబ్బతీస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో నిరంకుశ చర్యలకు పాల్పడింది. ఈ క్రమంలో బాహాటంగా బరితెగించి వ్యవహరించినవి కొన్నయితే, అచ్చంగా చట్టబద్ధంగా, చట్టం కోసమే చేస్తున్నట్టు కనిపిస్తూ చాపకింద నీరులా అనుకున్న పని కానిచ్చిన అతి తెలివి వేషాలు అనేకం.ప్రధాన ఎన్నికల కమిషనర్,కమిషనర్ల నియామక ప్రక్రియకు సంబంధించి పార్లమెంటులో ఇటీవల బిల్లు ఆమోదింపచేసుకోవడం ఈ రెండవ కోవలోకి వస్తుంది.2023 ఆగష్టులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆదేశాల అమలు కోసం ఈ చట్టం చేసినట్టు ప్రభుత్వం చెప్పుకుంది. కానీ వాస్తవానికి అక్షరాలా ఆ తీర్పు ప్రభావం లేకుండా చేయడానికి అందులోని కీలక అంశాలను తిరస్కరిస్తూ చేసిన శాసనం ఇది. 140 మంది ఎంపిల సస్పెన్షన్, దాన్ని కప్పిపుచ్చడం కోసం ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్‌ను అనుకరించారనే గగ్గోలు నేపథ్యంలో కీలకమైన ఈ శాసనం మరుగున పడిపోయింది. వాస్తవానికి అది భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడ్డలి పెట్టులాంటిది. ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఎన్నికల ప్రక్రియకు అధ్వర్యం వహించే ఎన్నికల కమిషన్ నియామకం ప్రధాని ఇష్టారీతికి వదిలేసే దుర్మార్గమది. ఇదంతా సుప్రీంకోర్టు చెప్పినట్టు చెప్పడం మరింత విపరీతం. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు(నియామక షరతులు, సర్వీసు పదవీ నిబంధనలు) బిల్లు2023 పేరిట వచ్చిన ఈ బిల్లును రాజ్యసభ డిసెంబర్ 12న ఆమోదించింది. ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, ప్రధాని నియమించే మరో కేంద్రమంత్రి సభ్యులుగా కమిటీ ఈ ఎంపిక కోసం రాష్ట్రపతికి పేరు సిఫార్సు చేస్తుంది. ఇప్పటికే కార్యదర్శులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన వారే ఈ పదవికి అర్హులుగా వుంటారు. అంటే నియమించే కమిటీలో ప్రధాని మాట అమలవుతుంది. నియామకానికి అర్హులైన వారు కూడా ఆ ప్రభుత్వంలో పనిచేసిన వారే అయి వుండాలి. ఇక ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి గురించి చెప్పేదేముంది?(ఒకసారి సిఇసిగా పనిచేశాక మరో పదవి చేపట్టరాదని మాత్రం ఇందులో వుంది.) ఈ బిల్లు సభ ముందుకు రావడానికి ముందు జరిగిన తతంగం మరింత కీలకమైంది.

రాజ్యాంగం, రాజకీయానుభవాలు

రాజ్యాంగం 324వ అధికరణం ఎన్నికల కమిషనర్‌ను రాష్ట్రపతి నియమిస్తారని మాత్రమే పేర్కొంది.అయితే ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా జరిగితేనే ప్రజాస్వామ్యం అన్నపదానికి అర్థముంటుంది. దీర్ఘకాలంపాలన చేసిన కాంగ్రెస్ హయాంలోనే ఎన్నికల కమిషన్ల తీరు విమర్శలకు గురైంది. ఇందిరాగాంధీ హయాంలో ఎన్నికల, ఉప ఎన్నికల నిర్వహణ వాయిదా, కేంద్రబలగాల వినియోగం వంటివి విమర్శల పాలైనాయి. 1972లో పశ్చిమబెంగాల్‌లో సీపీఐ(ఎం), వామపక్షాలను అధికారంలోకి రాకుండా చేయడానికి సైన్యాన్ని దింపి రిగ్గింగ్ చేసినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. చాలాసార్లు శాసనసభలను ముందే రద్దుచేయడం కూడా విమర్శల పాలైంది. ధనబలం ఫిరాయింపులు వంటి అనైతికత తాండవించడం మొదలైంది. కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసిన హెచ్ఎన్ బహుగుణ, విపిసింగ్ వంటి వారు ఉప ఎన్నికలు కోరితే వాటిని వాయిదా వేస్తూ రద్దు చేస్తూ ఇష్టానుసారం వ్యవహరించడం కూడా దేశం చూసింది. అప్పట్లో ఒకే ఎన్నికల కమిషనర్ వుండేవారు. అద్వానీ రథయాత్ర తర్వాత, విపిసింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేసిన అనంతరం కీలుబొమ్మ చంద్రశేఖర్ సర్కారు వచ్చింది. ఆ సమయంలో ఎన్నికల కమిషనర్‌గా వివిఎస్ రమాదేవికి అర్హతలున్నా కాదని టిఎన్‌శేషన్‌ను చేశారు. ఎన్నికల కమిషన్ అధికారాలను మొదటిసారి గట్టిగా ఉపయోగించిన శేషన్‌ను ఆదర్శంగా చెబుతుంటారు. కొన్ని విషయాల్లో ఆయన పాలక పార్టీలను అదుపు చేసిన మాట నిజమే గాని తనే ఒక నిరంకుశ కేంద్రంగా మారిపోయారు. మత రాజకీయాలను ఎన్నడూ పట్టించుకోలేదు. పార్టీల ప్రభుత్వాల రాజ్యాంగ బద్ధమైన హక్కులను కూడా భంగపరిచారు. ఆ సమయంలో తనను తొలగించే అవకాశం లేదు గనక మరో ఇద్దరు అదనపు కమిషనర్లను నియమించడం ద్వారా అదుపు చేయాల్సివచ్చింది.

సిఇసిపై సుప్రీం కీలక తీర్పు

తర్వాతి కాలంలో వివిధ ప్రభుత్వాల హయాంలో ఈ తీరు మారిందని కాదు గానీ మోడీ హయాంలో మిగిలిన రంగాలలో వలెనే ఇక్కడా ఏకపక్ష ధోరణి ముదిరిపోయింది. సిబిఐ ఇడి, సివిసి వంటి పదవుల నియామకంలో ఆశ్రితులను నియమించి ప్రతిపక్షాలపై ప్రయోగించే ధోరణి పరాకాష్టకు చేరింది. దీనిపై అనేక సార్లు సంబంధిత వ్యక్తులు సంస్థలూ కూడా సుప్రీం కోర్టులో సవాలు చేయడం చూశాం. ఎక్కువ సందర్భంలో నచ్చినవారిని అడ్డదోవలో అందలమెక్కించడం మాత్రం ఆగలేదు. పలుసార్లు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని అక్షింతలు వేసినా ఆగ్రహించినా ధోరణి మారింది లేదు. నచ్చిన వాళ్లను నియమించడం వారికి పదేపదే పదవీకాలం పొడగించడం పరిపాటి అయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విషయంలో ముందే వద్దన్నా వినకుండా నియమించడమే గాక రెండుసార్లు పొడగింపు తీసుకున్నారు. చివరకు ఇదే ఆఖరిసారని హెచ్చరించింది కోర్టు. ఇక మరింత కీలకమైన ఎన్నికల సంఘం విషయంలోనూ ఇదే సమస్య ఎదురైంది. ఏకపక్ష నియామకాలు జరగకుండా ఒక నియామక ప్రక్రియ నిర్దేశించాలని కోరుతూ ఎడిఆర్(అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) తరఫున 2022లో ఒక పిటిషన్ దాఖలైంది. దీన్ని త్రిసభ్య రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుండగానే సిఇసి పదవీ విరమణ వచ్చింది. ఆ సమయంలోనే అరుణ్‌గోయెల్ అనే కార్యదర్శి తన పదవినుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం, 24 గంటల్లోనే సిఇసిగా నియమించడం జరిగిపోయాయి. సుప్రీంకోర్టు ఒకవైపున ఈ విషయం విచారిస్తుండగానే ఇంత హడావుడి దేనికని తీవ్ర విమర్శలు వచ్చాయి. సిఇసి పదవీ కాలం ఆరేళ్లు, లేదా 65 ఏండ్లు నిండడం. ఇందులో ఏ కొలబద్దతో చూసినా గోయెల్ ఎంపికయ్యే అవకాశముండదు.తమముందుకు వచ్చిన నాలుగు పేర్లలోనూ గోయెల్ చిన్నవారుగనక తనను నియమించినట్టు అడ్వకేట్ జనరల్ సమర్థించుకున్నారు.ఈ నియామకాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైనప్పుడు కేంద్రం అధికారాన్ని ప్రశ్నించలేమని కోర్టు చెప్పింది. అయితే ఎడిఆర్ కేసులో దీనిపై సమగ్ర తీర్పు వస్తుందని కూడా సూచించింది.తీరా ఆ కేసు విచారణకు వచ్చినపుడు ఎజి ఆర్ వెంకట్రామన్ ప్రభుత్వ నిర్ణయాన్ని ఏకపక్షంగా సమర్థించారు. రాజ్యాంగం సిఇసి నియామకంపై ఎలాటి నిర్దేశకాలు చేయలేదని వాదించారు. ఏమీ చెప్పనప్పుడు మరింత జాగ్రత్తగా వుండాలని ,దీనిపై ఏవైనా మార్గదర్శకాలు ఇస్తామని సుప్రీంకోర్టు చెప్పగా అలా జోక్యం చేసుకోవాలని న్యాయవ్యవస్థకు అధికారం ఇవ్వలేదని కూడా ఆయన అభ్యంతరం చెప్పారు.రాజ్యాంగం ఈ విషయంలో మౌనం పాటించింది గనక కోర్టులు చేయడానికి లేదన్నారు. జస్టిస్ జోసఫ్ అధ్యక్షతన గల ధర్మాసనం దీనిపై తీర్పునిస్తూ సిఇసి నియామకంలో అనుసరించాల్సిన సూత్రాలపై పార్లమెంటు చట్టం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఇచ్చిన తీర్పులో న్యాయమూర్తి రాజ్యాంగం



హైదరాబాద్ : వచ్చే కొత్త ఏడాదిలో రూపాయి మారకం విలువ ఒత్తిడిని ఎదుర్కోవచ్చని.. లోహాలకు డిమాండ్ పెరగొచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంఒఎఫ్ఎస్) అంచనా వేసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 81–85 మధ్య ట్రేడింగ్ కావొచ్చని ఎంఒఎఫ్ఎస్ తన కరెన్సీ, కమోడిటీ ఔట్‌లుక్ 2024లో విశ్లేషించింది. ఆ రిపోర్ట్ ప్రకారం.. ఈక్విటీ, డెట్ విభాగంలో 25 బిలియన్ డాలర్లకు పైగా నగదు ప్రవాహనాలను ఆకర్షించే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా 2024లో ఫెడ్ మూడుసార్లు రేట్లను తగ్గించవచ్చని అంచనా. 2024లో అమెరికా తన అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. డాలర్‌కు స్వల్ప ప్రతికూలత ఉండటంతో రూపాయి విలువ 81.00 - 85.00 శ్రేణీలో నమోదు కావచ్చు. 2021, 2022తో పోల్చితే 2023లో కమోడిటీలు చాలా సానుకూల ప్రారంభాన్ని కలిగి ఉన్నాయి. లోహాల తీరు ఎక్కువగా చైనాపై ఆధారపడి ఉంటుంది. కొన్ని విభాగాల్లో ఆఫ్‌టేక్ చాలా ఆశాజనకంగా కనిపిస్తోంది. ఇది లోహాల డిమాండ్‌లో పునరుద్ధరణను సూచిస్తుంది.

బిఒబికి చిరిగిన నోట్ల దెబ్బ

- ఆర్‌బిఐ రూ.5 కోట్ల జరిమానా



న్యూఢిల్లీ : బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి)లో చిరిగిన నోట్ల మార్పిడికి సంబంధించిన లావాదేవీల్లో వ్యత్యాసం కనబడింది. దీంతో ప్రభుత్వ రంగంలోని బిఒబికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) భారీ షాక్ ఇచ్చింది. ఈ అంశంలో తమకు ఆర్‌బిఐ రూ.5 కోట్ల జరిమానా విధించినట్లు బిఒబి శుక్రవారం రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అదే విధంగా చిరిగిన నోట్లలో నకిలీ నోట్లను ఆర్‌బిఐ గుర్తించింది. దీనిపై అదనంగా మరో రూ.2,750 జరిమానా వేసింది.

డిసెంబర్ 18, 20 తేదీల్లో వేర్వేరుగా ఈ జరిమానా విధించినట్లు బిఒబి తెలిపింది. నిబంధనలు పాటించకుండా భారీ మొత్తంలో రుణాలు జారీ చేసినందుకు గత నెలలోనూ ఆర్‌బిఐ రూ.4.35 కోట్ల జరిమానా వేసింది. అదే విధంగా మహారాష్ట్రలోని ఠాణె జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు ఆర్‌బిఐ రూ.2లక్షల జరిమానా విధించింది. ఈ బ్యాంకు తమ డైరెక్టర్లలో ఒకరికి రుణం మంజూరు చేసిన కారణంగా ఈ జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది.

ప్రభుత్వ పాఠశాలకు ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ సాయం



హైదరాబాద్ : ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ మరోమారు తన మానవత దృక్పథాన్ని చాటుకుంది. సమాజంలోని అల్ప వర్గాలకు సాయం చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలకు, విద్యార్థులకు భారీ సాయాన్ని అందించింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని దేవరకొండ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు కంప్యూటర్లు, నిరంతర నీటి సరఫరా కోసం సబ్‌మెర్సిబుల్ పంప్ సెట్, ఆట వస్తువులు, పిల్లలకు బూట్లు, స్టేషనరీ తదితర ఉత్పత్తులను అందించింది. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రష్మి సిన్హా, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఎస్‌బిఐ లేడిస్ క్లబ్‌కు ఆ పాఠశాల హెడ్ మాస్టర్ డి కిశోర్ ధన్యవాదాలు తెలిపారు

ఓలా రూ.550 కోట్ల ఐపిఒ..

న్యూఢిల్లీ : ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) కోసం సెబీ వద్ద దరఖాస్తు చేసుకుంది. ఈ ఇష్యూలో రూ.5,500 కోట్ల నిధులు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం ఆఫర్ ఫర్ సేల్‌లో 95,191,195 ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధులను మూల ధన వ్యయాల, ఓలా గిగాఫ్యాక్టరీ ప్రాజెక్ట్, అనుబంధ సంస్థ ఒఇటి రుణాల చెల్లింపు, పరిశోధనా, ఉత్పత్తుల అభివృద్ధికి, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది.

వివో మనీలాండరింగ్ కేసులో మరో ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ వివో ఇండియా మనీలాండరింగ్ కేసులో తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఇడి) మరో ముగ్గురిని అరెస్టు చేసింది. ఇప్పటికే నలుగురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వివోతో పాటు మరి కొన్ని సంస్థల మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేసిన ఇడి పలు సెక్షన్ల కింద వివో ఇండియాపై అభియోగాలు మోపింది. వివో రూ.62,476 కోట్ల పన్ను ఎగవేతలకు పాల్పడిందని గతేడాది ఇడి సోదాల్లో వెల్లడయ్యింది.

ఘనంగా సెంట్రల్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 113వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆ బ్యాంక్ హైదరాబాద్ జోన్‌లో ఘనంగా నిర్వహించారు. జోన్ పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లోని శాఖలు, కార్యాలయాలు, రీజినల్ ఆఫీసుల్లోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సహా ఖాతాదారులతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఎన్‌జిఒలకు సాయం చేయడం, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం, అనాథలకు అహారోత్పత్తులు అందించడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్ జోన్‌లో జరిగిన కార్యక్రమంలో జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ పాల్గొని.. తమ ఖాతాదారులకు నాణ్యమైన, సంపూర్ణ బ్యాంకింగ్ సేవలు అందించడానికి తమ సంస్థ అంకితభావంతో ఉందన్నారు. బ్యాంక్ ఉన్నతికి పాల్పడుతున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.





జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను రాజ్‌భవన్‌లో 'ఛాన్స లర్ కనెక్ట్ అలుమ్ని ఇనిషియేటివ్' మెడిల్స్‌తో ఘనంగా సత్కరిం చారు. జేఎన్‌టీయూ పూర్వవిద్యార్థి అయిన ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావును గవర్నర్ తమిళిసై ఘనంగా సత్కరించి, మెడిల్‌ను అంద జేశారు. రామేశ్వర్‌రావు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన చర్యలు

- డ్రగ్స్ వినియోగం పై ఉక్కుపాదం
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- అవుట్ డోర్ ఈవెంట్లలో డీజేకు అనుమతి లేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకో వాల్సిన భద్రతా చర్యల గురించి శనివారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్‌లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎస్ఓటి, షీ టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.

అవుట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించ కూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగ కుండా నిరోధించడానికి తమ షీ టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. పబ్ లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయంలోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, తమ షాపులు, పబ్‌లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్‌లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదన్నారు.

రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ జానకి, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఎస్ఓటి డీసీపీ గిరిధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ, ఎస్ఓటి డీసీపీ మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహనాలు నడుపుతున్న 17 మంది మైనర్ల పట్టివేత

నవతెలంగాణ-సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్ పరిధిలో సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై వి. సత్యనారాయణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 17 మంది మైనర్లను పోలీసులు పట్టుకున్నారు. కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక దాడులను కొనసాగించారు. 12 ఏండ్ల నుంచి 17 సంవత్సరాల వయసున్న బాలురు వాహనాలు నడుపుతూ 17 మంది పట్టుబడ్డారు.

బాలుర తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలిచ్చిన యజమానులు కౌన్సెలింగ్‌కు హాజరుకావలసి ఉంటుందని ఎస్ఐ చెప్పారు. ఆ తరువాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు. నెంబర్ ప్లేట్ మార్పిడి చేస్తే చట్టరీత్యా నేరమని, హెల్మెట్ లేని, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ స్థానిక నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలని పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లతో సచివాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో ఎలాంటి ఎత్తు గడలు అవలాభించాలి అనే దానిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తప్పకుండ వచ్చే ఎన్నికలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం గెలవాలన్నారు. ఇది అతి ముఖ్యమైన స్థానం గా కాంగ్రెస్ భావిస్తోందని చెప్పారు. గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు అన్ని డివిజన్‌లలో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పెద్ద ఎత్తు న స్పందన వస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అవినీతి పై, అప్పుల పై ప్రజల కు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ధర్పలి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని యువత రాణించాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సామ నరసింహ రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటైన ద పవిలియన్ మండి ఆల్ అబౌట్ క్రికెట్ అండ్ ఫుడ్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు నిషికాంత్ రెడ్డి, రవి ముదిరాజ్, గౌతమ్, వినయ్, రాజేష్‌లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల భోజన బండారాలు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత, నాణ్యతలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వర్, పెద్దలు అభిమానులు, నాయకులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి మలక్ పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైపుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎంఐఎం యాక్టివ్ సభ్యులతో శనివారం కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు, ఉచిత వైద్య శిబిరాన్ని, పనులను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు కార్పొరేటర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కరోనా సమయంలో పెద్దలు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలక్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ జంగం మధుకర్ రెడ్డి

నవతెలంగా- సంతోష్ నగర్

ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం మధుకర్ రెడ్డి సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ నాలా పనులను శనివారం పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పనులు వేగవంతంగా, నాణ్యత ప్రణాళికతో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ జోన్ ఈస్ట్ డివిజన్ ఈఈ రోహిణి, డీఈ కార్తీక్, ఏఈఈ భరత్ భూషణ్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు కె ఆర్ సి రెడ్డి, సర్వేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి, కెఎస్ ఎన్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్

నవతెలంగాణ-హయత్‌నగర్

విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్ షిప్,ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదలయ్యేలా చూడాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వమైనా విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండె శివకుమార్, స్టాలిన్,అరుణ్, షేక్ షావళి తదితరులు పాల్గొన్నారు.

లార్డ్స్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-మీర్‌పేట్

జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత, ఏంజిల్ డ్రెస్ వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. పిల్లలు చేసిన నత్యాలు, పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన లోటస్ లాప్ విద్యార్థులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును లోటస్ లాప్ విద్య సంస్థల చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో పాటు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రథమ పౌరురాలు, భారత సర్వ సైన్యాధ్యక్షురాలైన రాష్ట్రపతిని కలవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాష్ట్రపతిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో రాష్ట్రపతిని కలవడం జీవితంలో మరిచిపోని జ్ఞాపకంగా మిగిలిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శివరామ కష్ణ, నిహారిక, ఆరాధ్య, సహస్ర, మేఘ సంజన, మణికంఠ, లాహిత్య, కార్తీక వర్ధిని, లావణ్య, కార్తీక రెడ్డి, అక్షర, హర్ష వీరేంద్ర జోషి, అదితి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి
- హస్తినాపురంలో నందనవనంలో నిరసన కార్యక్రమం



నవతెలంగాణ - హస్తినాపురం

పార్లమెంట్‌లో 146 మంది ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌కు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. లోక్ సభ ,రాజ్యసభలలో 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెందిన ఎంపీ ఇచ్చిన పాస్ ద్వారా ఆగంతకుడు పార్లమెంట్లోకి చొరబడి పొగ బాంబు వేశాడని విపక్ష ఎంపీలు దేశ భద్రతపై నిరసన తెలపడం జరిగిందన్నారు. అయితే దేశానికి భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు ప్రశ్నించినందుకు 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. ఎవరైతే ఆగంతకుడు పార్లమెంట్‌లోకి పోవటానికి పాసులు ఎవరు ఇచ్చారో వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎలా వచ్చారని అడిగిన ప్రతిపక్షల సభ్యులను సస్పెండ్ చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎటువైపు అడుగులేస్తుందో భారత ప్రజానికం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యులు ఎండీ కమర్, ఆర్ పాండు, బి. దుర్గారావు, పురుషోత్తం చారి ,శ్రీను యాదవ్ ,శ్రీనివాస్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -నాగోల్

సింగరేణి సంస్థ ఆవిర్భవించి 134 సంవత్సరాల గడిచిన సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాగోల్ డివిజన్‌లోని లలిత నగర్ లో గల కమ్యూనిటీ భవనంలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, సీనియర్ సిటిజన్ ఎస్.ఎస్ వి ప్రసాద్‌ను భీష్మ అవార్డుతో సత్కరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన కమిటీ లో అధ్యక్షులు గా దండం రాజు, రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శిగా ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులుగా కుంచె బీరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్.నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె.మీరా, ముఖ్య సలహాదారుగా టి. ఉమాకర్ కోశాధికారిగా యం.విజయబాబులతో పాటు 14 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల్లో నుంచి వచ్చిన ప్రతినిధులు మాట్లాడుతూ వారి సమస్యలను ఏకరువు పెట్టారు. కోల్ మైన్స్ పెన్షన్-1998 పథకంలో పేర్కొన్న నిబంధన ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్షించి, కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీ లో తీర్మానించాలని కనీస పెన్షన్ 15,000 రూపాయలు చెల్లించాలని, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అపరిమితంగా దేశ వ్యాప్తంగా అన్ని హాస్పిటళ్లలో అందించాలని, వారు డిమాండ్ చేశారు. అదే విధంగా విశ్రాంత ఉద్యోగులకు నెలవారి మందులు, సింగరేణి హాస్పిటల్స్‌తో పాటు ముఖ్య నగరాల్లో ఇచ్చే ఏర్పాట్లు చేయాలని, హైదరాబాద్, తెలంగాణ లోని ముఖ్య పట్టణంలో సింగరేణి విశ్రాంత కార్మికులకు విశ్రాంత భవన్ నిర్మించాలని, విశ్రాంత అధికారులకు సింగరేణి గెస్ట్ హౌజ్ లలో వసతి కల్పిస్తున్నట్టుగా విశ్రాంత కార్మికులకు అనుమతి ఇవ్వాలని, వివిధ ఏరియాల్లో ఖాళీగా ఉన్న క్వాటర్స్ లను రిటైర్డ్ కార్మికులకు కేటాయించాలని వారు కోరారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆర్.టి.సి బస్సులో వయో వద్దులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, తక్కువ పెన్షన్ పొందుతున్న వారికి వధ్యాప్య పెన్షన్ చెల్లించాలని, సింగరేణి విశ్రాంత కార్మికుడు మరణిస్తే దహన సంస్కార ఖర్చులు కింద రూ. 10,000 రూపాయలు చెల్లించాలని, బీబీ నగర్ ఎయిమ్స్‌లో ప్రత్యేకంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ఇరవై లక్షల గ్రాట్యుటి సీలింగ్ 1-1-2017 నుంచి అమలు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో పాటు, సింగరేణి యాజమాన్యం తమ డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతు తీర్మానించారు.

కాలనీ అభివృద్ధికి సహకరించాలి

- ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల వినతి




నవతెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్‌లోనిరాక్ టౌన్ కాలనీలో అభివద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ నూతనంగా ఎన్నికైన రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ యాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో మరోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు, అదేవిధంగా కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్‌లను శాలువాతో సత్కరించారు. అనంతరం కాలనీలో జరిగే అభివద్ధి పనులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రాక్‌టౌన్ కాలనీ అభివద్ధికి తోడ్పడాలని కోరుతూ రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను రాక్ టౌన్ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటానని, అదేవిధంగా రాక్ టౌన్ అభివద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, సంపత్ కుమార్, మాధవరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9 కేసులు నమోదు

నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ చౌరస్తా యాదిరెడ్డి గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా సుమారు 9 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 మంది ద్విచక్రవాహనాదారులు, 1 ఆటో డ్రైవర్‌పై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు.

ట్రాఫిక్ విభాగంలో తగ్గిన కేసులు...

- రాచకొండలో ఈ ఏడాది 21,78,708 కేసులు
- మద్యం సేవించి వాహనాలు నడిపి 279 మంది జైలుకు..



నవతెలంగాణ-హాయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగంలో గతేడాది కంటే ఈ ఏడాది కేసులు తగ్గాయి. ఈ మేరకు ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు ఈ ఏడాది వార్షిక నివేదకను విడుదల చేశారు. కమిషనరేట్ పరిధిలో మూడు ట్రాఫిక్ డివిజన్‌లు ఉన్నాయి. మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ఉప్పల్, కుషాయిగూడ,మల్కాజిగిరి. భువనగిరి డివిజన్ పరిధిలో చౌటు ప్పల్, భువనగిరి, యాదాద్రి. ఎల్‌బీనగర్ డివిజన్ పరిధిలో వనస్థలిపురం, ఎల్‌బీ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు ఉన్నాయి. అందులో ప్రధానంగా మోటారు వెహికల్ చట్టవ్యతిరేకమైన నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారిపై గత ఏడాది మొత్తం 21,95,373కేసులు నమోదవ్వగా వారి నుంచి 78,56,93,231 రూపాయల నగదు వసూలు అయ్యాయి. అయితే ఈ ఏడాది 21,78,708 కేసులు నమోదు అవ్వగా వాటి నుంచి రూ. 68,90,30,755 నగదు వసూలు అయిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అందులో హెల్మెట్ లేకుండా,సీటు బెల్ట్ లేకుండా,రాంగ్ రూట్‌లో, సిగ్నల్ జంప్ చేసి వాహనాలు నడిపిన,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై గత ఏడాది 14639 కేసులు నమోదవ్వగా 472మంది జైలుకు వెళ్లారు. అయితే ఈ ఏడాది మూడు డివిజన్ లలో 16155 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదవ్వగా 270మంది జైలుకు వెళ్లారు.

లిట్రాఫిక్ నియంత్రణ కు సహకరించాలి:డీసీపీ శ్రీనివాసులులిట్రాఫిక్ నియంత్రణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని యల్ బి నగర్ 2 ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు సూచించారు. పెరుగుతున్న వాహనాల రాకపోకలతో పాటు భూ విస్తీర్ణం తక్కువగా ఉండడం,గతంలో లాగా భారీగా పెండింగ్ లో చలాన్ లు కల్గిన వాహనాలను సీజ్ చేసే అవకాశం లేకపోవడంతో, నిరంతరం సీసీ కెమెరాల నిఘా తో ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తున్నాం.నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు.



క్రైస్తవ సోదరులకు బట్టల పంపిణీ

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రైస్తవుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శనివారం నారాయణ గార్డెన్‌లో క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుల మత భేదాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, సల్లూరి నాగ జ్యోతి, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ కపనిది, మాజీ సర్పంచి మెర్సీ భాయ్ మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, చర్చ్ పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజాలు

నవతెలంగాణ-ఉప్పల్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా దేవాలయ ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆ వైకుంఠ నాథుని కప కటాక్షాలు రాష్ట్ర ప్రజల అందరిపై ఉండాలని, కరోనా లాంటి మహామారిని ప్రపంచంలో రాకుండా కాపాడాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ , వాణి, సాయి రామకష్ణ, సాయి అక్షయ్,ఆలయ కమిటీ సభ్యులు కిరణ్ అన్నా, పిటాల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.



'అక్షర ఇంటర్నేషనల్'లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలోని అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శాంటా తాత వేషధారణలో అలరించారు. తోటి విద్యార్థులతో కలిసి పలు సాంస్కతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు జననానికి సంబంధించిన లఘు నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక పాఠశాల ఉపాధ్యాయ బందాన్ని, తల్లిదండ్రులను ఆకర్షించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. క్రిస్మస్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. ప్రేమ, త్యాగ నిరతికి చిహ్నం క్రిస్మస్ పండుగ అని.. కుల మత భేదంలేకుండా అందరూ క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాల న్నారు. కులమతాలకు అతీతంగా, శాంతి సార్వభౌమత్వా నికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అన్నారు. అలాగే పాఠశాలలో కూడా విద్యార్థులు అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమని, ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రితిక, పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించిన కేసీఆర్

- ప్రొఫెసర్ కోదండరాం
- రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలి
- ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి
- రెవెన్యూ ఉద్యోగులకు అండగా ట్రెసా
- ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్



నవతెలంగాణ-శామీర్ పేట

స్వార్థ చింతనతో రెవెన్యూ వ్యవస్థను మాజీ సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టించారని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సేవల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విలువ అమాంతం పెరగడంతో అడిగేవారు ఉండొద్దని గత ప్రభుత్వం వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేసి ఇష్టమొచ్చినట్లు రికార్డులు మార్చుకున్నారని ఆరోపించారు. అధికారులు ఏమి చేసినా నిజం కాలం నుంచి ప్రజలు భరిస్తున్నారని మౌనంగా ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమిష్టిగా రాజ్యాంగ బద్ధంగా ఏర్పర్చుకున్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉంటారు. రెవెన్యూ రికార్డు కరెక్ట్‌గా ఉంటే మీ జీవితాలు సంతోషంగా ఉంటుంది. మౌనంగా ఉంటే ముర్ఖాపు పాలనకు కారణం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు రాజ్యాంగం ప్రకారం చట్టానికి లోబడి పని చేయాలని సూచించారు. వీఆర్‌ఏ, వీఆర్‌ఓల జీవితం బాగు చేద్దామని ఈ సమావేశానికి వచ్చానని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అధికారం చేలాయించే అవకాశం ఉంటుందని దానికి కొన్ని పరిమితులున్నాయని పేర్కొన్నారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసిన పార్టీ ప్రభుత్వంలోకి రావడం సంతోషాదయకమని సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. 1984 వరకు రెవెన్యూ రికార్డులు పక్కాగా ఉండేవి. ఎన్టీఆర్ వచ్చాక పటేల్, పట్వారీ వ్యవస్థ తీసేశాక రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమయ్యింది. నేదురుమల్లి హయాంలో గాడిన పడ్డ రెవెన్యూ రికార్డులు, మళ్ళీ టీడీపీ వచ్చి వీఆర్‌ఓ వ్యవస్థ తీసేస్తే వైఎస్ హయాంలో వీఆర్‌ఓ వ్యవస్థను పునరుద్ధరించారని కేసీఆర్ సీఎం అయ్యాక తన స్వార్థం తో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని గ్రామ పరిపాలన, రెవెన్యూ పాలన బాగుండాలంటే వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థ ఉండాలని రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రెసాతో ప్రమాదం పొంచి ఉందని మన సంఘాన్ని గుర్తించి కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని రెవెన్యూ వ్యవస్థను కొంత వరకు ట్రెసా కాపాడిందన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థ రద్దు చేశక అడ్డగోలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూశాఖ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటదని ధరణి ఆపరేటర్లను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రెవెన్యూ ఉద్యోగులకు ట్రెసా అండగా ఉంటుందన్నారు. అనంతరం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ కుమార్, మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, ధరణి నర్సింహ రెడ్డి, రాజ్ కుమార్, నాగం రెడ్డి, శైలజ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, వివిధ జిల్లాల ట్రెసా అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఉప్పల్

బడుగు బలహీన అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపునకు కషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కురుమలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా రుమాలు శాలువా గొర్రె పిల్లతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే తన వంతు సాయం చేస్తానని చెప్పారు. కురుమలు రాజకీయంగా ఎదుగాలన్నారు. ఉప్పల్ జోన్ కురుమ డాక్టర్ లకు ముఖ్య అతిథులు పాశం యాదగిరికి, ఎంసెట్ కన్వీనర్ నర్రి యాదయ్యకు ఓయూ ప్రొఫెసర్ రాములుకు, ఏసీపీ కురువ రమేష్, యాదాద్రి ఎంపీపీ శీరా శ్రీశైలంకు 12 మంది కురుమ డాక్టర్లకు సన్మానం చేశారు. కురుమసంఘం నాయకులు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య నాయకుడు కాదు, ప్రజా సేవకుడిని అని అన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరిగే మల్లేష్, ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేపు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి చౌదరపల్లి పర్వతాలు, పెద్ద మల్లేష్, బేల్లం గట్టయ్య, హమాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ బిల్డింగులో ఉపాధ్యక్షులు రామచంద్రమూర్తి అధ్యక్షతన వారి స్వాగతోపాన్యాసంతో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సంవత్సరం వార్షిక నివేదిక సెక్రటరీ ఎస్.రామకష్ణ సమర్పించగా, వార్షిక ఆదాయ వ్యయాలు అసోసియేషన్ సభ్యులందరికీ ఫైనాన్స్ సెక్రటరీ పీవీ రమణ సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి. రామచంద్రమూర్తి, కార్యదర్శులుగా బి.దేవ్ రాజ్, సేనాపతి, ఏ.బాలయ్య ఏ.అంజయ్య గౌడ్, ఉపాధ్య క్షులుగా గాలయ్య, ఎస్. రామకష్ణ, పివి రమణ, ఫైనాన్స్ సెక్రటరీ పి వెంకట్ రెడ్డి, సలహాదారు పి.లక్ష్మారెడ్డి, డి.ఆదిరెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, దయానంద్, జ్ఞానేశ్వర్, కల్చరల్ సెక్రటరీ డి.సాయన్న, ఎండీ అంకుస్‌లను ఎన్నుకున్నారు. సలహాదారు లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 70 ఏండ్ల నుంచి 85 ఏండ్ల వయసున్న ఆరుగు రు అసోసియేషన్ సభ్యులు ఏ.కోటేశ్వర రావు ,పి.వెంకట్ రెడ్డి, కె.వీరేశం,ఆనంద్ రావు, డి.రాజమ్మ, కె.పాండు రంగలను సన్మానించారు. ఈ సమావేశం కార్యదర్శి బి రాజు వందన సమర్పణతో ముగిసింది.

అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వీరోజు నరేష్

నవతెలంగాణ-జవహర్‌నగర్

అయ్యప్ప ఆలయ అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరోజు నరేష్ గురుస్వామి అన్నారు. శనివారం జవహర్‌నగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో సలహాదారులు మేకల భార్గవ్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, శాగ నర్సింహా ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ జవహర్ నగర్ అయప్ప ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని, గత 7సంవత్సరాలుగా ఆలయ అభివద్ధికి తోడ్పడుతున్నానని తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక వ్వడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నూతన కమిటీలో వైస్ చైర్మెన్‌లుగా రాజశేఖర్‌చారి, పాండురంగ, పీవీఎం రమేష్, జనరల్ సెక్రటరీగా బిర్రు ఎల్లస్వామి, ముఖ్య సలహాదారుడిగా ఉన్న యి కష్ణబ్ నంబూత్రి, సెక్రటరీ రవిగౌడ్, కోశాధి కారిగా నర్రా మహేశ్, కార్యవర్గ సభ్యులు బ్రహ్మచారి, మహేందర్యాదవ్, మహేందర్‌రెడ్డి, కూన మహేష్, వేణుబారి, చిన్న, అల్వసుదామను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్రోద్యమంపై సదస్సు

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్రోద్యమం అనే అంశం పై సదస్సు కమలానగర్ ఆఫీసులో శనివారం నిర్వహించారు. సదస్సుకు స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నా రాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత పి. జయ ప్రకాష్ హాజరై ప్రసంగించారు. భారత స్వాతంత్ర పోరాటం కాంగ్రెస్ ద్వారా వచ్చిందని చాలామంది చెబుతుంటారు కానీ కాంగ్రెస్ కన్నా ముందే అనేక పోరాటాలు జరిగాయని చెప్పారు. బ్రిటిష్ వాళ్ళు ముందు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరు మీద వచ్చి వివిధ రాజులను పన్నాగాలతో మోసగించి ఆక్రమించారని అలాగే పానిపట్టు యుద్ధం ఇలాంటివి చేసి భారతదేశంలో సింహభాగం ఆక్రమించారని చెప్పారు.

అయినప్పటికీ అనేక సంస్థానాలు కొనసాగాయని చెప్పారు. మొదటి స్వాతంత్ర పోరాటం వివిధ సంస్థానాదుశులు కలిసి చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షా నాయకత్వాన పోరాటం చేశారని చెప్పారు. ఆ పోరాటం ఓడిపోయినప్పటికీ ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటిష్ రాణి చేతిలోకి భారతదేశం వెళ్లిందని కొన్ని సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఏర్పడినప్పటికీ శాంతియుత పద్ధతులు ప్రేరేపించిన పోరాట పంథాన కొనసాగించవలసి వచ్చిందన్నారు. బాలగంగాధర్ తిలక్ పోరాటం తర్వాత కాలంలో వచ్చిన గాంధీ ప్రభావం, సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్, కమ్యూనిస్టుల పోరాటాలు రైతు పోరాటాలు సంస్థానాల్లో తిరుగుబాట్లు ఇవన్నీ కలిసి స్వాతంత్ర్యం రావడానికి ఉపయోగపడ్డాయని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో హిందూ సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టి బ్రిటిష్ వాళ్లకు ఉపయోగపడిందని అన్నారు. శ్రీమన్నారాయణ స్వాతంత్ర పోరాట దక్పథాన్ని వివరించారు. కోమటి రవి, నాగయ్య , శారద ప్రసంగించారు. సదస్సును స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో జి శివరామకష్ణ, కేకే ప్రసాద్ బాబు, శివ, రుక్కయ్య, పి.బి చారి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం... ప్రపంచాన్ని రక్షించుకుందాం



జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

ప్లాస్టిక్ మహమ్మరితో ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని.. ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం ప్రపంచాన్ని రక్షించుకుందామని జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య పిలుపునిచ్చారు. శనివారం కార్పొరేషన్‌లోని అరుణోదయ ట్రస్టు చైర్మెన్ వెంకట్రరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధిద్దాం... పర్యావరణాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడటంతో మానవ శరీరంలో సంవత్సరానికి 18 లక్షల మైక్రోప్లాస్టిక్ కణాలు చేరుతున్నాయని, రకరకాల రోగాలతో మనిషి జీవితం చిన్నాభిన్నమౌతున్నదని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యవరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఫైరింగ్ కట్ట నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌అధికారులు, కార్పొరేటర్ సంగీతా రాజశేఖర్, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

యాసంగి పంటకు నీరు విడుదల

నవతెలంగాణ-శామీర్ పేట

రైతు బాగుంటే అందరూ బాగుంటారని శామీర్‌పేట ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు అన్నారు. యాసంగి పంటకు గాను శనివారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో శామీర్ పేట పెద్ద చెరువు తూము నుంచి పొలాలకు ఎంపీపీ నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అలియబాద్ సర్పంచ్ గురక కుమార్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ భూమి రెడ్డి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసు , నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రీ లోక్ అదాలత్

నవతెలంగాణ-కాప్రా

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్ట్ ఆవరణలో వివిధ కోర్టుల న్యాయ మూర్తులు న్యాయవాదుల సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా, కక్షిదారులు పరస్పర రాజీ కుదుర్చుకొని సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఈ నెల 30న జరగ బోయే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ముందస్తుగా 23న జిల్లా కోర్ట్ ఆవరణలో వివిధ కోర్టుల న్యాయ మూర్తులు న్యాయ వాదుల సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 2351 కేసులు పరిష్కరించారు. అదనపు జిల్లా న్యాయ మూర్తి జె.విక్రమ్ అధ్యక్షత వహించారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్ గిరి ఇన్‌చార్జి కార్యదర్శి మహేష్ నాథ్ , న్యాయ మూర్తులు అరుణ్ తేజ్, దేవి మానస, చిరాగ్ మెహతా , లక్ష్మి కళ ,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ జానకి , అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. వెంకట రమణ, కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





కాప్రా గాంధీనగర్‌లోని ఎంపీయూపీఎస్(హెచ్.డబ్ల్యూ) పాఠశాలలో శుక్రవారం తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారు సేవా డేస్ 2023లో భాగంగా విద్యార్థులకు స్వెట్టర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు టీటీఏ అడ్వైసరీ కౌన్సిల్ చైర్ డా హమర్నాథ్ పొలిచెర్ల, టీటీఏ అడ్వైసరీ మెంబెర్ శ్రీనివాస మనప్రగడ, రాంప్రసాద్ శీర్ల పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు ఎస్ మహేష్ , జి. కిష్టయ్య, టి.నర్సింగ్ రావ్ గాంధీనార్ యూత్ సభ్యులు జి హరి, జి.బాలయ్య , జి. కార్తీక్ , రాంచందర్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల మంగాపురం కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఇ.ఓ రవీందర్ రెడ్డి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

నవతెలంగాణ-కాప్రా



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో భూగర్భ డ్రయినేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రయినేజ్ పనుల లెవెలింగ్ నాణ్యత ప్రమాణాలను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు డీజీఎం సతీష్, మేనేజర్ సందీప్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మెరీడియన్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మార్చి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే బాధ్యతను పాఠశాలలు తీసుకోవాలని జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం మెరిడియన్ పాఠశాలలో (ఉప్పల్) జరిగిన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా పాఠశాల యాజమాన్యం చోరువ తీసుకోవాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచ స్థాయిలో అన్ని రంగాలలో అభివద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థలో కూడా సమూలమైన మార్పులు అవసర మని అ విధమైన ఏర్పాట్లు మెరిడియన్ పాఠశాల చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శిం చిన సాంస్కతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ పెసరు మాదురి రెడ్డి, ప్రిన్సిపాల్ రోజా పాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





దాతృత్వం చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-కీసర

నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ విద్యార్థులు దాతృత్వం చాటారు. పాఠశాలలో శనివారం ఘనంగా క్రిస్మస్ ఉత్సవాలు జరపడంతో పాటు అనాథ బాలురకు, అనాథ వద్ధులకు విద్యార్థులు తమ చిట్టి చేతులతో సహాయాన్ని అందించారు. తమ తోటి విద్యార్థులతో కలిసి నిత్యావసర వస్తువులైన సబ్బులు, కొబ్బరి నూనె, టూత్ పేస్టులను, బ్రషులను, జండు బాం, వాజ్ లైన్, షాంపులు, సర్ఫ్ పాకెట్స్, బిస్కెట్ పాకెట్స్‌తో పాటు చలికి తట్టు కునేందుకు దుప్పట్లు ను కూడా సేకరించి తమ దగ్గరలో ఉన్న కరుణా స్వచ్ఛంద సేవాసంస్థలోని బాలురకు, ఐకా మ్ సంస్థ దగ్గర ఉన్న లూర్దుమాత అనాథ ఆశ్రమంలో, ఆర్‌ఎల్ నగర్ లో కల ఎల్డర్స్ వద్ధాశ్రమంలోని అనాథ వద్ధులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన విద్యార్థులను, ఉపాధ్యాయులను కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అభినందించారు .



క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యాజ్యోతి విద్యార్థులు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి మండలం పరిధిలోని ప్రయివేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన వివిధ తరగతుల ఆట పోటీల్లో విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ బహుమతి, సీనియర్ బాలురు కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి, సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు గెలు పొందారు. అలాగే బాలుర జూనియర్ కబడ్డీ పోటీల్లో విద్యా జ్యోతి విద్యార్థుల సత్తా చాటి ప్రథమ బహుమతి గెలు పొందారు. ఈ సందర్భంగా విద్యాజ్యోతి పాఠశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, అనిల్ అయ్యం, వరప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి విద్యా జ్యోతి పాఠశాల ప్రతిభ చూపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

స్పీకర్‌ను కలిసిన కె.యం ప్రతాప్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నూతనంగా నియమితులైన రాష్ట్ర శాసనసభాపతి (స్పీకర్) శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్‌ను, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ కలిసి, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోల లక్ష్మి, బిజిలి కృష్ణ, మహమ్మద్ పాషా, మహ్మద్ రషీద్, నక్క ప్రకాష్, మాద రమేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్ అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

కారు డ్రైవర్ అదృశ్యమైన సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం... ఐడీపీఎల్ కాలనీ కిశోర్ పరిసర ప్రాతంలో నివాసముండే కిశోర్ కారు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. గురువారం సాయంత్రం ఏపీహెచ్ ఆర్కేలనీ పార్కింగ్ స్థలం వద్ద కేఏ 56 4988 నంబర్ గల కారును పార్క్ చేసి కారులో కూర్చొని ఉన్నాడు. తదనంతరం కారు అక్కడే ఉంది కానీ కిశోర్ కనిపించలేదు. కిశోర్ స్నేహితుడు విశాల్ అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. కిషోర్ ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద గాలించినా ఫలితం లేదు. దీంతో కిశోర్ సోదరుడు రాజశేఖర్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింహరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్



నవతెలంగాణ-దుండిగల్

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మ గూడలోని నర్సింహరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సొసైటి అప్లికేషన్, ఏఐ అండ్ ఎంఎల్ ఇన్ సివిల్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ అంశంపై భారత ప్రభుత్వ సంస్థ విజ్ఞాన సాంకేతిక శాఖ సంశోధన సంస్థ విజ్ఞాన, సాంకేతిక శాఖ శాస్త్ర శాఖ భారత ప్రభుత్వం (సిఎస్ఐఆర్) సహకారంతో వారం రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ఈ వర్క్ షాప్ సాంకేతిక, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్ వల్ల కొత్త కొత్త సాంకేతికతను భావి తరాలకు అందించేందుకు ఉపయోగపడతాయన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి వర్క్‌షాప్ నిర్వహించి తద్వారా సమాజానికి హితం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని వారం రోజులుగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎవిఎల్ ఎన్ సుజిత్, డీన్ రాంశుభారెడ్డిలను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, డా.పి.దిలీప్ రెడ్డిలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డా.పి.దిలీప్ రెడ్డి నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులందరికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాథం సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, పలు కళాశాలల నుంచి అధ్యాపకులు తదితరులు హాజరయ్యారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో ఇంటింటికి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు సాంబశివరావు, డివిజన్ నాయకులు గోపాల్, ప్రభాకర్, లింగం, రవి, శశిధర్, నాగయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభ సందర్భంగా, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, సాయి బాబు చౌదరి, గంగాధర్ కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, అభిమానులు, తదితరులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ, శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటానని, నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి, కేటీఆర్‌కి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. మరింత భాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

ఆరోహి షూవింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మిషన్స్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని ఎటీసీ హెూటల్‌లో ఆరోహి షువింగ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి డాక్టర్ శిరీష మల్లాడి ఆధ్వర్యంలో, శనివారం బ్రదర్ షువింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మెషన్స్ ఎగ్జిబిషన్ సేల్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా టీవీ ఆర్టిస్టులు, సినీ నటులు, మోడల్స్ పాల్గొని ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోహి సేవింగ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి.డాక్టర్ శిరీష మల్లాడి మాట్లాడుతూ.. సాధారణ మహిళగా ఉండిపోకుండా అసాధారణ మహిళగా ఎదగాలనే సదుద్దేశంతో, ఈ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. సరసమైన ధరలతో, సులువుగా ఆపరేట్ చేసే విధంగా షువింగ్ అండ్ ఎంబ్రాయిడింగ్ మిషన్స్ విక్రయిస్తున్నామని తెలిపారు. ఇంట్లో ఉండే హౌస్ వైఫ్స్‌కు, జీవితం ఇంతే అని ఇంట్లో ఉండిపోయే మహిళలకు ఈ వ్యాపారం ఒక సువర్ణ అవకాశమని అన్నారు. రెండు లక్షలలోపు ఈ మిషన్లు విక్రయిస్తున్నామని అన్నారు. కావున ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగిణి, ఉష, వాహిని, గాయత్రి, టివి ఆర్టిస్టులు, మూవీ, ఆర్టిస్టులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీవీఆర్ హై స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దేశానికి అన్నంపెట్టేది రైతన్నేనని అటువంటి రైతు లేనిదే ఏ రాజ్యం లేదని, రైతన్నకు అండగా నిలిచేందకు సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు పాత్ర పోషించాలని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి అన్నారు. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్ లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ రెడ్డి... భారతదేశపు 5వ ప్రధానమంత్రి "భారతదేశపు రైతు విజేత"గుర్తింపు పొందిన 'చౌదరి చరణ్ సింగ్' జన్మదినం సందర్భంగ "కిసాన్ దివాస్" జరుపుకుంటామని తెలిపారు. టీవీఆర్ విద్యార్థులు రైతు కష్టాన్ని శ్రమను పండించే విధానాన్ని నృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. రైతు ఎప్పటికైనా "రారాజు"అని రైతు గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఒక రైతుకు సామాన్యుడు అందించే ప్రోత్సాహం, ధైర్యం, రైతుకు మనో నిబ్బరం చేకూరుతుంది. కనుమరుగవుతున్న కాల గమనాన్ని మననం చేసుకున్నట్లు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతాం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని జై సంతోష్ నగర్‌లో నెలకొన్న అంతర్గత డ్రయినేజీ, రోడ్డు సమస్యలను బస్తీ వాసులు వినాయక్ రెడ్డి, సురేష్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డిని కార్పొరేట్ కార్యాలయంలో శనివారం కలిసి అంతర్గత డ్రయినేజీ, రోడ్డు పలు సమస్యలను కాలనీ వాసులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆదేశించారు. వీలైనంత త్వరగా అంతర్గత డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచి రోడ్లను వెంటనే పునరుద్దించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని సూచించారు.

అన బోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి పోచంపల్లిలోని ఆయన నివాసంలో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై తమ ప్రియతమ నాయకుడిని ఘనంగా సత్కరించి వారి భారీ కేక్ కట్ చేసి బాన సంచారాలు పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మల్లేష్ యాదవ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీశైలం యాదవ్, మోహన్ రెడ్డి, శ్యామ్ రావు, సీతారాం రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలను అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టర్లకు, ఆయన చేతులమీదుగా నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లోక రక్షకుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్‌లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, పాస్టర్స్ ఎమ్. రాజు, ఎమ్.ఎమ్. సురేష్ కుమార్, ఎమ్. సత్యరాజు, ఎ. గోపి తదితరులు పాల్గొన్నారు.



యస్‌యస్‌డి గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

కూకట్‌పల్లి: క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని, ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడని, అలాంటి క్రీస్తు జన్మదినం రోజున పాఠశాలోని విద్యార్థులు బైబిల్ పఠనం, జీసస్ గీతాలాపనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సురభి రవీందర్ రావు, ఆయన సతీమణి సురభి దుర్గా వాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ సురభి తేజస్విని, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : రామకృష్ణాపురంలోని హెలెన్ కెల్లర్స్ స్కూల్ నందు మినీ కిస్మస్ వేడుకలను పిల్లలు చాలా చక్కగ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు లైన్ పటాన్ ఉమరాన్ విచ్చేసినారు. ప్రత్యేక అతిథిగా పాస్టర్ విజయరాజు, వారి బృందంతో విచ్చేసి విద్యార్థులకు సువార్తను ప్రకటించారు. జీసస్ క్రైస్ట్ పుట్టుక జీసస్ సందేశాన్ని ఆటపాటలతో సైకలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ పండుగ వాతావరణం కలిగించారు. లైన్ పటాన్ ఉమరాన్ మాట్లాడుతూ జీసస్ మన అందరిని రక్షించుటకై భూలోకంలో జన్మించారన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మనకు ఎంతో సంతోషాన్ని తెలియపరుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సెల్ఫీ స్టూడెంట్స్ కూడా ఉత్సాహంతో పాల్గొని బధిర విద్యార్థులతో కలిసి క్రిస్మస్ పండుగను చక్కగా చేసుకోవడం హెలెన్ కెల్లర్స్ మేనేజ్‌మెంట్‌కు, ఉపాధ్యాయ బృందానికి చాలా మంచిగా అనిపించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ముగం తెలిపారు. అదే విధంగా కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన శైలజ, విమల, ఉపాధ్యాయులను అభినందించారు.



హెలెన్ కిల్లర్ స్కూల్‌లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు ...

అక్రమ నిర్మాణాలు తొలగింపు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఎల్లమ్మబండ షంషీగూడ వద్ద హెచ్‌టీ లైన్ కింద నిర్మించిన అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు హెచ్‌టీ లైన్ కింద నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సుస్మిత, టీపీఎస్ సోమేశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండికి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పు రాము



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన బండి రమేష్‌ను తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఉప్పు రాముకలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బండి రమేష్‌నీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి దినేష్, గంట శ్రీనివాస్ గౌడ్, తూము సంతోష్, గొట్టిముక్కుల వెంకట్, రాఘవేందర్, అనిల్, రామారావు, అచ్చిరెడ్డి, సత్యం తదితరులు ఉన్నారు.

తిరుమల, తిరుపతి దేవస్థానంలో మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరేడ్‌మేట్

మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, తన సతీమణి మమత రెడ్డి, మిత్రుడు గోగినేని శ్రీనివాస్ దంపతులతో కలిసి ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ కు చెందిన వివిధ పార్టీల నుంచి వాసు మిత్రబృందం సుమారుగా 500 మందితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హనుమంతు రెడ్డి ,సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానుల పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి పలు కాలనీల నుంచి వచ్చిన ప్రతినిధులు వారి కాలనీలలో ఉన్న సమస్యలు చెప్పారు. పలు డివిజన్ల కార్పొరేటర్ల వారికి ఎదురైన సమస్యను స్పందిస్తూ ప్రతి కాలనీకి ప్రత్యక్షంగా వచ్చి సమస్యలపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన నేపథ్యంలో రానున్న రోజుల్లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించి ప్రజల మన్నలని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని ముందుకు వెళతామనీ కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురంలో గల హెలెన్ కెల్లర్స్ స్కూల్‌లో శనివారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాఠశాల స్థాపక అధ్యక్షులు లయన్ పటాన్ ఉమర్ ఖాన్, ప్రత్యేక అతిథిగా పాస్టర్ విజయరాజు వారి బృందం హాజరైనారు. ఈ సందర్భంగా వారు, విద్యార్థులకు ఏసు సందే శం, సువార్తను అందచేశారు. జీసస్ క్రైస్ట్ పుట్టుక, జీసస్ సందేశాన్ని వినిపించారు.బధిర విద్యార్థుల ఆట పాటల తో ఎంతో ఉత్సాహ పూరిత వాతావరణంలో ఈ వేడుక కన్నుల పండుగగా జరిగింది.

బాపూజీ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యల పైన శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీలో కామన్ రిక్రూట్మెంట్ బోర్డును తక్షణం రద్దుచేసి యూనివర్సిటీలు స్వయంగా నియామకాలు జరపాని, ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఓయూ భూములను భూ కబ్జాదారుల నుండి పరిరక్షించాలని ఓయూ భూముల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలానే ఓయు అభివృద్ధికి 1000 కోట్లు కేటా యించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు, కార్యదర్శి ఆంజనేయులు, రవి నాయక్ మాట్లాడుతూ ఓయూలో పీజీ, పీహెచ్‌డీ పెంచిన ఫీజులను తక్షణం వెనక్కి తీసుకోవాలని అలానే హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కేజీ టు పీజీ వరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణం విడుదల చేయాలి. ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలని అలానే క్యాంపస్‌లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాయి కిరణ్, రమాటేంకి శ్రీను, సహాయక కార్యదర్శి కృష్ణ,రాజు, నాయకులు శ్రీకాంత్, స్వాతి, యాతంత్రీ,సందీప్,యశ్వంత్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో.. నేడు సీఎం ఓఎస్‌డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

గత సంవత్స రం క్రితం సికిం ద్రాబాద్ కంటో న్మెంట్ బోర్డ్ సీఈవో పనిచేసిన అజిత్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీగా మిత్రులయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన తరుణంలో అజితరెడ్డికి ఈ అవకాశం లభించిందని తెలి పారు. పది రోజుల క్రితం వరకు బెంగళూరు కంటోన్మెంట్‌లో సీఈఓగా పనిచేస్తుండగా ఈ అవకాశం ఆయనకు లభించిందని తెలిపారు. కేంద్ర రక్షణశాఖ ఉద్యోగి అయిన అజిత్‌రెడ్డి డిప్యూటేషన్ మీద ఐదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓఎస్‌డి ఉండనున్నారు. ఎంతో మంది సీఈవోలు ఉన్న అప్పటికి కేవలం 2010 బ్యాచకు చెందిన అజిత్‌రెడ్డికి ఈ అరుదైన అవకాశాలు లభించటం పట్ల కంటోన్మెంట్ ఉద్యోగులు నాయకులు కూడా ఆశిస్తున్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన లేమితో కోల్పోతున్న ప్రాణాలు

● వైద్యులు సలహాలు సూచనలు ఎంతో అవసరం

● ప్రముఖ వైద్యులు అరుణ్‌కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రం నుండి సిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందించిన సేవలకు గాను ప్రముఖ వైద్యులు ఒమేగా డైరెక్టర్ ఆఫ్ నేఫ్రాలజీ మరియు ట్రాన్స్‌ప్లంట్ సర్వీస్ డాక్టర్ అరుణ్ కుమార్ ఈనెల 12న ఢిల్లీలో ప్రముఖ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ నామినేషన్ ప్రక్రియలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రొఫెసర్ డాక్టర్ బదల్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ సీల్డ్ అందుకున్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బెస్ట్ నేప్రలాజి అవా ర్డును అందుకోవడం చాలా సంతోసంగా ఉందన్నారు. కొంత మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఇష్టను సారంగా మందులు వాడటం మంచిది కాదని, వైద్యులను సంప్రదించడం శ్రేయస్కరమని, లేని యెడల ప్రమాదాల పారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యుల సలహా సూచనల మేరకు కిడ్నీ వ్యాధి .గ్రస్తులు అందరికీ అన్ని రకాల మెడిసిన్ ఉపయోగపడని వారు సంవత్సరానికి ఒక మారు లేదా రెండు మార్లు వైద్య, రక్త పరీక్షలు, అన్ని వయసులవారు తప్పనిసరిగా చేసుకొని వైద్యుల సహకారంతోనే మెడిసిన్ వినియోగించాలని సూచించారు. నెప్రో ప్లస్ సంస్థ సిఓఓ, రోహిత్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో డయాలసిస్ రోగులకు వసతులు కల్పిం చడం కోసం కృషి చేస్తున్నరని అందుకు ఆయననూ అభినదిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ నటుడు విరాట్ అశ్విన్ పాల్గొని ఈ అవార్డు తెలంగాణ రాష్ట్ర వైద్యునికి రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు.

కేసీఆర్ చేసింది అప్పులే..తెలంగాణ అభివృద్ధి కాదు



● కేసీఆర్ చేసిన దోపిడీపై విచారణ జరిపించాలి

● ఓయూలో ప్రొఫెసర్స్, విద్యార్థుల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

కేసీఆర్ పదేండ్ల కాలంలో చేసింది అప్పులే తప్ప తెలంగాణఅభివృద్ధి కాదని ఓయూ ప్రొఫెసర్లు, విద్యార్థులు పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం కేసీఆర్ చేసిన అప్పులపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ సోషల్ సైన్స్‌డీన్ ప్రొ.అర్జున్ రావు కుతాడి ఓయూ తెలుగు శాఖ హెడ్ ప్రొ. సి.ఖాసిం, ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా.నాగేశ్వరరావు లతోపాటు ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు నెల్లి సత్య, ఉద య్, ఎన్ఎస్‌యుఐ ఓయూ ప్రెసిడెంట్ మేడ శ్రీనివాస్, విద్యార్థి నాయకులు బొమ్మెర సమ్మయ్య, సుమన్ తదితరులు పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అప్పులు కుప్పలుగా చేసి కమిషన్ల కోసం అనవసర ఖర్చులు చేశారని విమర్శించారు. ప్రాజెక్టులు, విద్యుత్ ఒప్పందాల పేరుతో లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవ స్థను చిన్నాభిన్నం చేశారని వివరించారు. ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో నిధులు కేటాయించకుండా, నియా మకాలు చేపట్టకుండా విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ చేసిన ఆర్థిక దోపిడీపై ఉన్నత న్యాయమూర్తులచే విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను పునర్ నిర్మించుకునేందుకు, విద్యా పరిశోధనలు పెంచుకుని సమాజానికి దేశ ప్రగతికి దోహదపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి అలాగే సుస్థిరమైన అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

ఓయూలో వణికిస్తున్న చలి

● చలి మంటలతో ఉపశమనం..ఆలస్యంగా వాకింగ్‌కు వస్తున్న వాకర్స్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం దట్టమైన ఆటవిక ప్రాంతాలతో విస్తరించి ఉండటంతో చలి ప్రభావం రోజురోజుకు పెరగడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థులు ఇక వసతి గృహాల ఆరుబయట చలి మంటలతో కాస్త చలి తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. పలు వసతి గృహాల్లో కిటికీల అద్దాలు లేక, కొన్ని డోర్స్ కూడా పగిలి పోయి హెూల్స్ పడటంతో విద్యార్థులు ప్రత్యామ్నాయంగా వాటికి స్టడీ ఫ్యాడ్స్, ఫ్లెక్సీలు అడ్డు పెట్టుకొని చలితో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక ఓయూకు నిత్యం తెల్లవారు జామున 4-30 నుండే వాకింగ్, వివిధ వ్యాయామం చేసేందుకు ఓయూలో పలు గ్రౌండ్స్, ఆట వీక ప్రాంతాల్లోకి వచ్చే వాకర్స్ కూడా పొద్దేకేవరకు వాకింగ్ రావడం జరుగుతుంది. మరి కొంతమంది సాయంత్రం నాలుగు గంటలకు వాకింగ్ వస్తున్నారు.

ఘనంగా ముగిసిన జంతుశాస్త్ర అంతర్జాతీయ సదస్సు



● పలు అంశాలపై ప్రజెంటేషన్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సైన్సు కళశాల జంతుశాస్త్ర విభాగం శత జయంతి ఉత్సవాల సందర్బంగా జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జువాలజీ -ఇన్నో వేషన్స్ ఛాలెంజస్ అండ్ అప ర్చునిటీస్ " అనే అం శాలపై కళశాల సెమినార్ హాల్లో గత 3రోజుల జాతీయ సదస్సు ఘనంగా ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్‌సీయూ లైఫ్‌సైన్స్ మాజీ హెడ్ ప్రొ.అనిత జగోటా అల్జీమర్ అండ్ పార్కిమ్ సన్ డిసిస్ జకల్ రిథమ్‌పై ప్రసంగించారు. టీఎస్ అండ్ ఏపీ రీజినల్ డైరెక్టర్ ఫర్ హెల్త్ డా.అనురాధ మేడోజు బయో సెక్యూరిటీ బయలాజికల్ వేపన్స్ లేజీ ఏషన్ అండ్ బయాజికల్‌యాక్ట్ అనే అంశంపై ప్రసంగించారు. సీడీఏఫ్డీ మాజీ డైరెక్టర్ డా.తంగారాజన్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారా యణ, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, సైన్సు డీన్ ప్రొ.కరుణ సాగర్‌లు ప్రసంగించారు. జువాలజీ విభాగం హెడ్, ఆర్గనైజింగ్ సేకరేటరీ డా.ఎం.మాధవి, కో జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.ఎవి.రాజా శేఖర్‌లు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సెమి నార్‌లో 43 పోస్టర్ ప్రజంటేషన్స్, 23 ఓవరల్ ప్రజెంటేషన్స్ చేసినట్లు చెప్పారు. పీహెచ్‌డీ,పీజీ విద్యార్థులు, సబ్జెక్ట్ నిపుణులు ఈ సదస్సులో 4 టెక్నికల్ షెషన్స్‌గా విభజించి పరిశోధకులు వారి వారి పరిశోధన పత్రాలు సమర్పించారు. విభాగం బిఓఎస్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ ప్రొ.ఎస్.జితేందర్ నాయక్, ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్య, ప్రొ.శ్రీనివాసులు, ప్రొ.పద్మజ, ప్రొ.చిత్ర, ప్రొ.ఎ. నాగేశ్వరరావు, విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



వైకుంఠ ఏకాదశి సందర్బంగా అద్దాల మండపంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వేంచేసి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అనువంశిక వ్యవస్థాపక ధర్మకర్త గుమిడెల్లి శ్రీనివాస్, గుమిడెల్లి రవిందర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి. కొమ్మాలు లు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట



తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో హైదరాబాదు నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోడ రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్బంగా మేడి పాపయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ప్రతి ఉద్యమంలో తన వంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పిల్లలకు అందుబాటులో జాతీయ స్థాయి ప్లే స్కూల్

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఇండియాస్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ ప్రీస్కూల్ చైన్‌ప్లే గ్రూప్‌లో భాగంగా లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ను బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, చర్చిపాస్టర్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైద రాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ లండన్‌కిడ్స్ ప్లే స్కూల్ ద్వారా 2-6 వయసు గల పిల్లలు చేర్చవచ్చు అని, ప్లే స్కూల్ ద్వారా పసిపిల్లల ఆరోగ్యం, శారీరికంగా, మాన సికంగా మంచిగా ఉంటుందని అలాగే తల్లిదండ్రులు ఈ మధ్య ప్లే స్కూల్లోనే చేర్చే ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో లండన్ కిడ్స్ ప్లే స్కూల్ యగమన్యం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ-బేగంపేట్

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబానికి మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అండగా నిలిచారు. బాధితుడి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నుండి మంజూరైన రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు పత్రాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద బాధితుడి కుటుంబ సభ్యు లకు అందజేశారు. అమీర్‌పేట డివిజన్ బీజేఆర్ నగర్‌కు చెందిన నిమ్మ అనిల్ కొంత కాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ వైద్యుల వద్దకు చికిత్స కోసం వెళ్లారు. అనిల్ కు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని, అందుకు భారీగానే ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో అనిల్ కుటుంబ సభ్యులు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి సహకారంతో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ పరిస్థితిని వివరించి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. స్పం దించిన శ్రీనివాస్ యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి స హాయ నిధి నుండి రూ.2 లక్షలను మంజూరు చేయిం చారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీజేజేఆర్ నగర్‌కు చెందిన శంకర్ తదితరులు ఉన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీ నాథ్ వైకుంట ఏకాదశి పర్వదిన సందర్భంగ, శనివారం తిరుమల లో మిత్రులతో కలిసి శ్రీ వేంక టేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజాలందరికి వైకుంట ఏకాదశి శుభాకాంశలు తెలియజేశారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అవగాహన లేమితో ఆరోగ్య అనార్థాలే ఎక్కువ

● ఆరోగ్యంగా ఉండడానికి వైద్యుల సూచనలు ముఖ్యం

● ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కాంచన లక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆయుర్వేదంపై అవగాహన ఎంతో అవసరమని, అలోపతి, ఆయుర్వేద హెూమియపతి లకు ఉన్న తేడాలు తప్పకుండా తెలుసుకోవాలని అవగాహన లేమితో ఆరోగ్య అనార్థాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని డాక్టర్ కాంచన లక్ష్మి తెలిపారు. నవ తెలంగాణ విలేకరితో ముఖాముఖి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

విలేకరి: ఆలోపతి అంటే ఏమిటి?

డాక్టర్ : కాంచన లక్ష్మి :

అనుపతి అంటే ప్రస్తుతం మనం వెళుతున్న లేదా తీసుకుంటున్న వైద్య సేవలను అలోపతి లోకి వస్తాయి వెం టనే ఉపశమనం లభించడం తోపాటు ఆరోగ్యంగా కూడా ఉంటాం కానీ అందరికీ అన్ని రకాల మెడిసిన్ మందులు కచ్చితంగా ఉపశమనం కలిగించే గ్యారెంటీ ఉండదు వీట ీవల్ల సమస్యలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉం టుంది. వైద్యుల సలహాలు సూచనలు పాటించకుండా తీసుకుంటే ప్రాణాలకే ప్రమాదం

విలేకరి.. ఆయుర్వేద హెూమియోపతి అంటే ఏమిటి...

డాక్టర్ : అయుర్వేదంపై అవగాహన లేమితో ఆరోగ్య ంగా ఉండడం అటు ఉంచితే అనారోగ్యంగా మారడానికి ఎక్కువగా అవకాశం ఉందని, అందువల్ల ఆరోగ్య నష్టం ఎక్కువ జరుగుతుందన్నారు. ఆయుర్వేదం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క రూ వివిధ సామాజిక మాధ్యమాలను చూసి పాటిం చ డం వల్ల అవగాహన లేని తోనే అనర్థాలు ఎక్కువగా సంభవి స్తున్నాయన్నారు. వైద్యులను సాంప్రదించకుండా వారి సలహాలు సూచనలు పాటించకుండా సామాజిక మాధ్య మాలను నమ్మి మోసపోవద్దని తప్పకుండా వైద్యుల సలహాలు సూచనలు తీసుకునే ఆయుర్వేద హెూమి యోపతిలను వాడాలన్నారు.

విలేకరి : ఆయుర్వేదంలో ముఖ్యంగా తెరేపి చర్మవ్యాధులను అరికట్టడం అలాగే ఇతర వ్యాధులను అరికట్టడానికి సంవ త్సరాల తరబడి సమయం ఎందుకు తీసుకుంటారు.దీనివల్లే ఆయుర్వేదంకు చాలా మంది దూరంగా ఉంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

డాక్టర్ :చర్మ వ్యాధులను అరికట్టడం అంత సులువేమి కాదు ఎందుకంటే ప్రస్తుత జీవనశైలిలో తీసుకుని ఆహారపు అలవాట్లు నిద్రలేమి మానసిక ఒత్తిడి వలన అలాగే వాతావరణ కాలుష్యం చలి తీవ్రత పెరగడం వల్ల సాధాంణంగానే చలికాలంలో చర్మం పొడిబారడం "ఎగ్జిమా దార్మటైటిస్"వంటి వ్యాధుల బారిన పడడం సాధారణమన్నారు. కానీ దశలోని వీటిని గుర్తిస్తే అరికట్టడానికి సులువుగా ఉంటుందన్నారు. అలాగే సామాజిక మద్య మాలను నమ్మి సొంతగా వైద్యం తీసుకోవడం మార్కెట్లో దొరుకుతున్న వివిధ రకాల క్రీములు ఇష్టాను సారంగా వినియోగించడం వల్ల కూడా చర్మవ్యాధులు పెరుగుతున్నాయని కనీస అవగాహన లేని తోనే ఈ నష్టానికి బాధ్యులవుతున్నవారు లెక్క చెప్పడం కూడా కష్టమని వారందరికీ తాను సూచించేది ఒక్కటే వైద్యుల సలహాలు సూచనలు లేకుండా ఇటువంటి ప్రక్రియలు చేయవ ద్దని విజ్ఞప్తి చేశారు.నవీన యుగంలో వారి జీవన శైలి ఆహారపు అలవాట్లు ఇతరత్రా కారణాల వల్లే సమ స్యలు కొని తెచ్చుకుంటున్నారని విమర్శలకు కారణం కూడా ఇదేనని ఆయుర్వేద దీర్ఘకాలిక ఉపశమనాన్ని అంది స్తుందన్నారు. సోరియాసిస్ నిర్లక్ష్యం చేయకుండా ఆరం భంలోనే వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ఆయుర్వేద చికిత్స తీసుకొని ఉపశమనం పొందవచ్చున్నారు.

విలేకరి : అసలు ఈ వ్యాధి లక్షణాలు దీనికి గల కారణాలు ఏమిటి?

డాక్టర్ : ఈ వ్యాధి ఎక్కువగా ముంబెతి వెనుక భాగం, మోకాలు ముందు భాగం, తల,విపు, ముఖం, చేతులు, పాదాల ద ఎక్కువగా కనిపిస్తుందనీ కొన్ని రకాల ఇన్ఫెక్షన్స్ వలన, వంశపారప ర్యంగా, మానసిక ఒత్తిడి వలన, చర్మం పొడిబారడాన్ని నిర్లక్ష్యం చేయడంవలన, అధికంగా ఆల్క హా లు, పొగత్రాగడం వలన,వ్యాధి నిరోధక శక్తి తగ్గి సోరి యాసిస్ అశోకవచ్చని తెలిపారు.లక్షణాలు... ఈ వ్యాధి సోకిన వారిలో చర్మం పొలుసుల మదిరిగా రాలిపోవడం, చర్మం దళసరిగా మారిపో వడం,నొప్పి రావడంతో పాటు నీటి బుడగల వంటి పొక్కు లు వచ్చి నీరు వంటి ద్రవం కారడం దురద, మంట రాత్రి వేళల్లో అధికంగా ఉంటుం దన్నారు. తలలో చేప పొలుసుల వలె చుండ్రు, దురద, వెంట్రుకలు రాలడం చెవి వెనుక, చెవి లోపల లేక చెవితమ్మెలపై, నుదిటీపై మానని పుండ్లు పొట్టు రాలడం మోకాళ్ళ నొప్పి రూపు, మోకాళ్ళ కదలిక తల్లి, మోకాళ్ళు వంకర పోవడం కొం దరిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గోళ్లు పుచ్చు కోవడం వంటి లక్షణాలు గమనించవచ్చున్నారు. దీనికి కారణాలు ఎక్కువగా మద్యం పొగ చేయనీ గుట్కా ఫాస్ట్ ఫుడ్ బయట తినడం నూనె పదార్థాలు వంటివి వినియోగించడమే కారణం అన్నారు.

విలేకరి : వీటిని అదుపు చేయడం అరికట్టడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

డాక్టర్ కాంచన : ముందు నుంచి చెబుతుంది ఒక్కటే సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం సమస్యరానికి రెండుసార్లు తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, కేవలం వైద్యుల సూచన మేరకే మందులు,మెడిసిన్ వినియోగించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలను పక్కనపెట్టి వైద్యుల సూచనలు తప్పకుండా పాటిస్తే 50 నుంచి 100శాతం వ్యాధిని అదుపు చేసినట్లేనని అలోపతి ద్వారా అప్పటికప్పుడే ఉపశమనం లభించిన తప్పకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కొందరికి మాత్రం ఉంటుందన్నారు. ఆయుర్వేదంలో దీర్ఘకాలికంగా ఉపశమనం లభించడంతోపాటు ఆరోగ్య సమస్యలు మాత్రం కచ్చితంగా ఏ ఒక్కరికి ఉండవని చెప్పారు. నిత్యం కనీస కాలినడక యోగ వ్యాయామం అలాగే కచ్చితంగా నిత్యం కాలకృత్యాలు అన్ని చేసుకుని తప్పకుండా స్నానం చేసిన తర్వాతే ఆహారం భుజించాలని వేడివేడిగా కొంచెం కొంచెమే తీసుకోవాలి ఎక్కువగా మాంసాహారాన్ని వినియోగించవద్దని సూచించారు. అత్యధికంగా పోషకాలు ఉండే ఆకుకూరలు తప్పుదినుసులు డ్రై ఫ్రూట్స్ అలాగే చాప గుడ్డు తో పాటు రాత్రిపూట తక్కువగా తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకొని ప్రస్తుత జీవనశైలిలో మెట్రో నగరాలు జీవిస్తున్న ప్రజలైతే ఎలక్ట్రికల్ వస్తువులను తక్కువగా వినియోగించడంతోపాటు 8 గంటలకూ తగ్గకుండా నిద్ర తప్పనిసరిగా పోవాలని అప్పుడే ఈ వ్యాధి నుండి పూర్తి జాగ్రత్తలు తీసుకున్న వారిమి అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా జీవించగలుగుతామని సూచించారు.

ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా సుపరిపాలన దినోత్సవంగా "సివిల్ సర్వీసెస్ ఆస్పిరెంట్స్ క్లబ్" శనివారం అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆర్ట్స్ కాలేజీ లో హెఫ్ ప్రొఫెసర్ సి.అరుణజ్యోతి, అసిస్టెంట్ ప్రొ.టి.ప్రేమ య్యల అధ్వ ర్యంలో నిర్వ హిం చారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొ. చింతా గణేష్ ముఖ్య అతిథిగా హాజరై సుపరిపాలన దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తు వాజ్‌పేయి సేవలను నెమరువేసుకున్నారు. సభాధ్యక్షులు డా.టి.ప్రేమయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజాస్వామ్య పరిరక్షణకు, పీడిత-తాడిత ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. అనంతరం విద్యార్థులు "గుడ్ గవర్నెన్స్" పై పీపీటీ ప్రెజెంటేషన్ చేశారు.





వయసు శరీరానికే కానీ, మనసుకు కాదని నమ్ముతూ.. ఏడుపదుల వయసులోనూ అలసిపోకుండా పరుగు తీస్తోంది. నిండైన ఆత్మవిశ్వాసంతో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధిస్తుంది. పరుగు తీసిన ప్రతిచోట పతకం ఖాయం చేసుకుంటుంది. 30 ఏండ్లకే ఏమీ సాధించలేకపోయామని నిరాశ... నిస్పృహలకు గురయ్యే యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆమే వెటరన్ అథ్లెట్ **టమాటా రామానుజమ్మ**. మలేషియాలో జరిగిన పోటీల్లో 70ఏండ్ల వయసులోనూ పరుగు తీసి రజత పతకం సాధించింది. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ గౌరవాన్ని సమున్నత స్థానంలో నిలుపుతున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని దేశం తరఫున మలేషియా వెళ్లేందుకు ఎంపికైంది.

ఏడుపదుల వయసులోనూ ఆగని పరుగు

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన వెటరన్ అథ్లెట్ రామానుజమ్మ. రెండున్నర శత దశాబ్దాలుగా జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలతో పాటు అంతర్జాతీయ వేదికలపై పరుగు తీస్తూ ప్రతిభ కనబరుస్తోంది. మాస్టర్ అథ్లెట్‌గా పేరు పొందిన ఆమె 100కుపైగా పతకాలు సాధించింది. పరుగు పందెంతోపాటు యోగా, కరాటేలోనూ ప్రతిభ కనబరుస్తోంది.

క్రీడల పట్ల ఆసక్తితో...

పదవ తరగతి వరకు చదువుకున్న రామానుజమ్మ 10ఏండ్ల ప్రాయం నుంచే క్రీడల్లో ఆసక్తి పెంచుకుంది. భర్త భూషయ్య సహకారంతో మొదటి సారి 1995లో మాస్టర్ అథ్లెట్‌గా పరుగు పందెంలో పాల్గొంది. ప్రైవేటు ఉద్యోగం చేస్తూనే పరుగుపై ఆసక్తి పెంచుకొని మహిళలోకానికి ఆదర్శంగా నిలిచింది. 1996లో కరీంనగర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ వెటరన్ అసోసియేషన్ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించింది. ప్రస్తుతం 70 ఏండ్ల నిండిన ఆమె ఇప్పటివరకు పరుగు పందెం, జావలిన్ త్రో, షాట్ పుట్ క్రీడల్లో 60 బంగారు పతకాలు, 44 వెండి పతకాలతో పాటు మరెన్నో ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలను అందుకుంది. హర్యానాలో

సమాజ సేవలోనూ

క్రీడల్లోనే కాదు సమాజసేవలోనూ ముందు భాగంలో ఉంటానంటుంది. రామానుజమ్మ తన కండ్లతో పాటు దేహాన్ని సైతం మరణానంతరం కరీంనగర్లోని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థకు మెన్స్ క్లబ్ ద్వారా దానం చేసేందుకు ముందుకు వచ్చింది. దేహాన్ని ఆసుపత్రికి అందించేందుకు అంగీకార పత్రాన్ని ఇచ్చింది. 70 ఏండ్ల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా ఆమె అందర్నీ పలకరిస్తూ సాగిపోతున్నది.

పరుగుల రాణి..

1997లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో జరిగిన ఏపీ వెయిటర్ అమెచ్యూర్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొని వంద మీటర్ల రిలే పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించింది.1998లో ఏలూరులో జరిగిన పోటీల్లో పసిడి పతకం సాధించింది. 1999లో పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన ఏపీ రాష్ట్ర వెటరన్ ఆమెచ్యూర్ అథ్లెటిక్ మీట్‌లో స్వర్ణం సాధించింది. 2000లో హైదరాబాదులో జరిగిన ఓపెన్ వెటరన్ అథ్లెటిక్ మీట్‌లో, 2001 వరంగల్ జిల్లా కాజీపేటలో జరిగిన పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో పసిడి పతకం సాధించింది. 2004-05 హైదరాబాద్, చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 2007 జనవరిలో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణం సాధించిన ఆమె 2012 డిసెంబర్లో విశాఖపట్నంలో జరిగిన పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది.



స్వర్ణం దూరం చేసింది

నాకు చిన్ననాటి నుండి ఆటలపై ఉన్న ఆసక్తితో పోటీల్లో పాల్గొంటున్నాను. అందుకే పోటీలు ఎక్కడున్నా పట్టుబడి మరీ వెళ్తాను. పాస్పోర్టులో నా వయసు 50గా నమోదయింది. దీంతో నా వయసు 70 అయినా 50 ఏండ్ల వాళ్లతో పోటీపడి పరుగు తీయాల్సి వచ్చింది. దీంతో నాకు మూడో స్థానంలో రజతం వచ్చింది. 70 ఏండ్ల వాళ్లతో పోటీ పెడితే బంగారు పతకం సాధించేదాన్ని. చిన్న పొరపాటు నాకు స్వర్ణాన్ని దూరం చేసింది. అయినా అంత దూరం వెళ్లి పతకం సాధించడం మరచిపోలేని అనుభూతి. త్వరలో ఈనెల 30న రాష్ట్రస్థాయి మీట్ అథ్లెటిక్‌లో పాల్గొంటున్నాను.

- దాసరి శిరీష,
సిరిసిల్ల రూరల్

మానసిక ఆరోగ్యానికి...

ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకుంటారు కానీ మానసిక ఆరోగ్యం గురించి పట్టించుకోరు. దీనివల్ల చిన్న విషయానికి కూడా ప్రతిసారి టెన్షన్‌కు గురవుతారు. మానసిక ఆరోగ్యం బాగుండాలంటే మంచి దినచర్యను పాటించాలి. దీనివల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతాం. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఇందుకోసం ఎలాంటి అలవాట్లు పాటించాలో ఈ రోజు తెలుసుకుందాం.

తగినంత నిద్ర : మంచి నిద్ర మనసుకు చాలా విశ్రాంతినిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం సరైన సమయంలో నిద్రపోవడం సరైన సమయంలో మేల్కొనడం మానసిక ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. కాబట్టి నిర్ణీత సమయంలో నిద్రపోవడాన్ని అలవాటు చేసుకోవాలి. 6 నుంచి 8 గంటల పాటు నిరంతరాయంగా నిద్రపోయేలా చూసుకోవాలి. మీ మనసు ఎంత రిలాక్స్‌గా ఉంటే అంత మెరుగ్గా పని చేస్తుంది. ఇది మీ ఏకాగ్రతను పెంచుతుంది. దీనివల్ల మీరు బాగా పని చేస్తారు.



రోజూ వ్యాయామం: రోజువారీ వ్యాయామాలు మిమ్మల్ని మానసికంగా దృఢంగా ఉంచుతాయి. రోజూ 15 నుంచి 30 నిమిషాల పాటు నడవడం లేదా వ్యాయామం చేయడం వల్ల మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. వ్యాయామం చేసినప్పుడు శరీరంలో హ్యాపీ హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మిమ్మల్ని ప్రశాంతంగా ఆరోగ్యంగా చేస్తాయి.

సమతుల్య ఆహారం: ప్రశాంతమైన మనసు కోసం ఆరోగ్యకరమైన ఆహారం అవసరమని వైద్యులు చెబుతున్నారు. మంచి ఆహారం మనసుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని ఎన్నో పరిశోధనలు రుజువు చేశాయి. అందువల్ల ప్రతిరోజు మసతుల్య ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. తద్వారా మనసు ప్రశాంతంగా టెన్షన్ లేకుండా ఉంటుంది.

డ్రగ్స్‌కు దూరంగా: వైద్యుల ప్రకారం ఏ రకమైన డ్రగ్స్ అలవాటు అయినా మానసిక ఆరోగ్యానికి చాలా హాని కలిగిస్తుంది. కాబట్టి మనం అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

సామాజిక సంబంధాలు: మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులతో మీరు ఎంత బాగా కనెక్ట్ అయి ఉంటే మీ మానసిక ఆరోగ్యం అంత మెరుగ్గా ఉంటుంది. అందువల్ల నిత్యం ప్రజలతో మాట్లాడాలి. మీ అభిప్రాయాలను పంచుకోవాలి. దీనివల్ల మీ మనసు తేలికపడుతుంది. మీకూ ప్రశాంతత లభిస్తుంది.

కాఫీ మరకలు వదిలేలా..



దుస్తుల మీద కాఫీ, టీ మరకలు పడినపుడు త్వరగా వదిలవు. అలాంటి సమయంలో ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువుల ద్వారా వాటిని తొలిగించుకోవచ్చు. అదెలాగంటే....

- కాఫీ పడిన వెంటనే నీళ్లు చల్లితే మరక పెద్దదవుతుంది. అలా కాకుండా టిష్యూ పేపర్ని లేదా దూది ఉండల్ని ఆ మరకలపై ఉంచితే చాలా వరకు అవి పీల్చేస్తాయి. కొద్ది సమయం తర్వాత దుస్తులను ఉతికితే సరి.. మరకలు అంతగా ఏర్పడవు.
- అందుబాటులో ఉండే లిక్విడ్ డిటర్జెంట్‌లు అందుబాటులో ఉంటే కొంచెం వేలితో తీసుకుని మరక పడిన చోట రాయాలి. పావుగంటయ్యాక ఆ ప్రాంతంలో మాత్రమే రుద్ది ఉతికితే సరిపోతుంది.
- తెల్లని దుస్తుల మీద మరక మరీ ఇబ్బందిగా కనిపిస్తుందనుకుంటే.. గుడ్డులోని తెల్లసొన తీసుకుని దానికి కాసిని వేడి నీరు కలిపి ఈ మిశ్రమంలో స్పాంజిని ముంచి మరక మీద రుద్దాలి. తర్వాత నీళ్ళు పంపు కింద ఉంచితే సరిపోతుంది.
- వెనిగకర్ లో చల్లటి నీళ్ల కలిపి అందులో మరకలు పడిన దుస్తుల్ని నానబెట్టాలి. అరగంటయ్యాక సబ్బుతో ఉతికితే మరక త్వరగా పోతుంది.

ఊర్లు విషమయం...

(మొదటిపేజీ తరువాయి)

చిత్తనూరు ప్రధాన రహదారి గుండా వెళ్తుంటే కంపెనీ కాలుష్యానికి ముక్కు పుటాలు అదిరిపోతాయి. మన్నెవాగుతో పాటు సమీప చెరువులన్నీ విష జలాశయాలుగా మారాయి. ఈ కంపెనీ నుంచి వచ్చిన కాలుష్యం వల్ల మనుషులే కాదు,మూగ జీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి. మిషన్‌బగీరథ నీరు సైతం విషంగా మారుతోంది.

గ్రామాలకు కూలీలు ఎవ్వరూ... రావడం లేదు

ముఖ్యంగా చిత్తనూరు గ్రామంలో పొలం పనుల కోసం సమీప జిన్నారం, ఎక్లాస్‌పూర్ గ్రామాల నుండి ప్రతి రోజు రెండు వేల మందికి ఉపాధి లభించేది. ఇప్పుడు ఈ గ్రామం మొత్తం జల,వాయు కాలుష్యంగా మారింది. గ్రామస్తులు రోగాల బారిన పడటంతో ఈ గ్రామాలకు కూలీలు రావడం లేదు. దీంతో పొలం పనులు కుంటుబడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకపోగా తమ ప్రాణాలు హరిస్తున్న ఇథనాల్ కంపెనీని ఇక్కడి నుంచి తరలించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

అనర్థాలు అనేకం

ఇథనాల్ కంపెనీ వల్ల ప్రతి రోజూ 450 టన్నుల బొగ్గు పులుసు గాలిలో, నీటిలో కలుస్తోంది. కంపెనీ నుంచి వెలువడుతున్న కాలుష్యకారక రసాయనాలను మన్నెవాగులో కలుపుతున్నారు. నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయి. మూగ జీవాలు, పశువులు మృత్యువాతపడుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారు. అస్తమా, చర్మ వ్యాధి, కంటి చూపు, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులకు ప్రమాదం వాటిల్లుతోంది. ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేస్తే.. మాబతుకులు బాగు పడుతాయని అనుకున్నాం.కాని మా బతుకులు ఆగం ఆవుతాయని అనుకోలేదు.ముఖ్యంగా మ పశువులు, కోళ్ల, గొర్రెలకు సైతం గడ్డుకాలం వచ్చింది. విషం జిమ్మె కంపెనీపై చర్యలు తీసుకోవాలి. లేనిచో మాకు ప్రత్యమ్నాం చూపాలని పలువురు గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు.

28 నుంచి మరో రెండు గ్యారెంటీలు

(మొదటిపేజీ తరువాయి)

తీరిన విషయం తెలిసిందే. దీంతోపాటు ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామన్న వాగ్దానంపై సర్కారు దృష్టి సారించింది. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలన, పెండింగ్ పనులు, ఆర్థిక వనరులు తదితర కీలకాంశాలపై కలెక్టర్లు శ్వేతపత్రాలు సిద్ధం చేసినట్టు తెలిసింది. వాటిని సీఎం రేవంత్‌కు ఆదివారం నాటి సమావేశంలో వారు అందించనున్నారు. ధరణిపై సమగ్రంగా చర్చించిన తర్వాత ప్రభుత్వం నియమ, నిబంధనలు రూపొందించనున్నట్టు తెలిసింది. వీటన్నింటితోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద రూ. 10 లక్షలు అమలు తీరును కలెక్టర్లు రేవంత్‌కు వివరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే పథకాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.

హైకోర్టు కొత్త భవన నిర్మాణానికి ఏర్పాట్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైకోర్టు నూతన భవన నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేస్తున్నామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారంనాడాయన రాజేంద్రనగర్ మండలంలో హైకోర్టు భవనానికి కేటాయించిన వంద ఎకరాల స్థలాన్ని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయన వెంట ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలీ, జస్టిస్ టి వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయసేనారెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కావల్సిన మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. తమ ప్రభుత్వం దీనిపై తక్షణం స్పందించి, ఏర్పాట్లు పూర్తిచేస్తున్నదనీ, జనవరిలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దీనికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీరాజ్ కార్యదర్శి, ఎమ్ రఘునందన్‌రావు, న్యాయశాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోళికెరి తదితరులు పాల్గొన్నారు.

సంఘ్ సన్నిహితులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు !

న్యూఢిల్లీ : సంఘ్ పరివార్‌కు సన్నిహితంగా ఉండే అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కట్టబెట్టేందుకు వీలుగా ఢిల్లీ యూనివర్సిటీలో నియామక ప్రక్రియ చేపట్టిందని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు, పలువురు ఎంపీలు ఆరోపించారు. ఢిల్లీ వర్సిటీ సహా ప్రభుత్వ యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో వారంతా దేశ రాజధానిలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశమయ్యారు. వివిధ కేంద్ర విశ్వవిద్యాలయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్ఎస్ఎస్‌కు సన్నిహితంగా ఉండే వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా చేర్చుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో నియామక ప్రక్రియనే పక్కదారి పట్టిస్తున్నారని ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జకీర్ హుస్సేన్ కళాశాలలో 12 సంవత్సరాలు సేవలు అందించిన ప్రముఖ దళిత ఉపాధ్యాయుడు లక్ష్మణ్ కుమార్‌ను ఇటీవలే తొలగించారని వారు గుర్తు చేశారు.

యూనివర్సిటీలోని హిందీ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న అపూర్వానంద్ విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీని నియంత్రించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేశారు. సిలబస్ రూపకల్పనలో ఆయా విభాగాల నుండి సూచనలు తీసుకునే వారే లేరని చెప్పారు. దశాబ్దాల తరబడి విద్యాబోధన చేస్తున్న వందలాది మంది అధ్యాపకులను తొలగిస్తున్నారని, ఇంటర్వ్యూలో వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలు ప్రమాణాలు పాటించని పక్షంలో బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు నష్టపోతారని అన్నారు.

నియామకాలలో పారదర్శకతే లేకుండా పోతోందని జేఎన్‌యూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డీకే లోబియాల్ మండిపడ్డారు. యూనివర్సిటీలలో ఉమ్మడి ప్రవేశ పరీక్షలు ప్రవేశపెట్టడంతో విద్యా వ్యవస్థ పైన దాడి మొదలైందని ఢిల్లీ వర్సిటీ అధ్యాపక సంఘం మాజీ అధ్యక్షురాలు నందితా నారాయణ్ చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు జరుపుతున్న ఆందోళన నుండి విద్యను వేరు చేయరాదని డీఎంకేకు చెందిన ఎంపీ విల్సన్ అభిప్రాయపడ్డారు.

కేయూలో ర్యాగింగ్!

(మొదటిపేజీ తరువాయి)

దృష్టికి వెళ్లింది. క్యాంపస్‌లోని ఆడిటోరియం వద్దకు ఇటీవల జూనియర్లను రప్పించి పరిచయం పేరిట వేధించారని ఆరోపణలున్నాయి. బాధిత విద్యార్థినులు 30 మంది వరకు ఉంటారని తెలుస్తోంది. కామర్స్ విభాగం ఘటన వెలుగులోకి రావడంతో జువాలజీ జూనియర్లు తమను వేధించిన విషయాన్ని ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.షమిత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీనియర్లు, జూనియర్లను ప్రొఫెసర్ వై.వెంకయ్య, ఇతర అధ్యాపకుల సమక్షంలో విచారణ జరిపారు. రైలులో పల్లీలు ఎలా అమ్ముతారో చూపాలని, పాటలు పాడాలని తమను వేధించారని జూనియర్లు తెలిపినట్టు సమాచారం. కాగా.. తాము ఫ్రెండ్లీగా వ్యవహరించామని, ర్యాగింగ్‌కు పాల్పడలేదని సీనియర్లు చెప్పినట్టు తెలిసింది. విచారణ అనంతరం విషయాన్ని రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 81 మందికిపైగానే సీనియర్లు ఉంటారని, వారిని హాస్టల్ నుంచి వారం రోజులపాటు సస్పెండ్ చేసినట్టు హాస్టళ్ల డైరెక్టర్ వై.వెంకయ్య తెలిపారు. మరో విభాగానికి చెందిన సీనియర్లు కూడా జూనియర్లను ర్యాగింగ్ చేసినట్టు ప్రాథమికంగా డైరెక్టర్ దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు.

పత్తాలేని యాంటీ ర్యాగింగ్ కమిటీలు

యూనివర్సిటీలో రెండు మూడేండ్లుగా యాంటీ ర్యాగింగ్ కమిటీలను నియమించడం లేదు. గతంలో యూనివర్సిటీలోని కాలేజీలతోపాటు, విభాగాల వారీగా యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఉండేవి. ఈ కమిటీలు విస్తృతంగా ప్రచారం చేసేవి. ఇప్పుడు ఎలాంటి కమిటీలూ లేకపోవడంతో సీనియర్లలో భయం లేకుండా పోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధానంగా మహిళా హాస్టల్లో ర్యాగింగ్ కొద్ది రోజులుగా జరుగుతుందని తెలుస్తోంది.

క్యాబ్ డ్రైవర్లకు టీహబ్ ద్వారా ప్రత్యేక యాప్

(మొదటిపేజీ తరువాయి)

హామీనిచ్చారు. వివిధ తరగతులకు సామాజిక రక్షణ కల్పించడంలో తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అసంఘటిత కార్మికుల ఉపాధి, సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామంటూ తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.. ఆ క్రమంలో విధాన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం రాజస్థాన్‌లో చేసిన చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమర్థవంతమైన చట్టాన్ని ప్రవేశపెడతామని హామీనిచ్చారు.



సంస్థలు కూడా కేవలం లాభాపేక్షగా మాత్రమే పని చేయకుండా, కార్మికులు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి సారించాలి. గివ్ అండ్ టేక్ పాలసీని పాటించని ఎంత పెద్ద సంస్థలపైనైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడోం. నాలుగు నెలల క్రితం స్విగ్గి బాయ్ కుక్క తరిమితే భవనంపై నుంచి పడి మృతి చెందాడు. అప్పట్లో ప్రభుత్వం వైపు నుంచి ఏదైనా సాయం అందిస్తారని చూశా.. కానీ ప్రభుత్వం అతడి కుటుంబాన్ని పట్టించుకోలేదు. ఇలాంటి సంఘటనలు జరిగిన సమయంలో ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాలి. అందుకే ఆ కుటుంబం వివరాలు సేకరించి సీఎం సహాయనిధి నుంచి రూ. 2 లక్షలు అందించాని అధికారులకు ఆదేశిస్తున్నా...' అని సీఎం తెలిపారు.

ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కింద గ్రామసభలు నిర్వహిస్తున్నామనీ, అక్కడ క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్లు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ప్రభుత్వానికి విన్నవించుకోవచ్చని సీఎం ఈ సందర్భంగా సూచించారు. డిజిటల్, మాన్యువల్ ఏ రూపంలోనైనా వాటిని సమర్పించొచ్చని తెలిపారు. ప్రతీ నాలుగు నెలలకొకసారి గ్రామ సభలు నిర్వహిస్తామనీ, ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ సెక్రెటరీలు రోహిత్ చౌదరి, మన్సూర్ అలీఖాన్, మాధుయాష్కీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ఫ్లేట్, పక్కనే ఉన్న హోర్డింగులు కాలిపోయాయి. ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని భావిస్తున్నారు.

టెర్రస్‌పై షార్ట్ సర్క్యూట్ : యాజమాన్యం

అంకుర ఆస్పత్రి టెర్రస్‌పైనే షార్ట్ సర్క్యూట్ జరిగిందని యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. విషయం తెలిసిన వెంటనే ఫైర్ డిపార్టుమెంట్ వారికి సమాచారం అందించడంతో వారు వెంటనే మంటలను అదుపులోకి తెచ్చారని తెలిపింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని.. హాస్పిటల్ సిబ్బంది, రోగులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొంది.

ముగిసిన రాష్ట్రపతి శీతాకాలం విడిది

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది ముగిసింది. హైదరాబాద్‌లో శీతాకాల విడిది కోసం ఈ నెల 18వ తేదీన భారత వాయుసేన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి.. పర్యటన శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి శనివారం ఉదయం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట విమానాశ్రయం నుంచి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లారు. విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రెవెన్యూ గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, త్రివిధ దళాలకు చెందిన అధికారులు రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.


మిమిక్రీ నేరమా?

(మొదటిపేజీ తరువాయి)

దయాళ్ సింగ్ నేతృత్వం వహిస్తారు. ఈ ఏజెన్సీయే పార్లమెంటు భద్రతా వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. తన నేతృత్వంలోని సంస్థ వైఫల్యం పైనే సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ విచారణ జరపడాన్ని ప్రతిపక్ష ఎంపీలు తప్పుపడుతున్నారు. అయినా ఈ అనుమానాలను కేంద్రం పట్టించుకోవడం లేదు. బెనర్జీ మిమిక్రీ ఉదంతానికి కులం రంగు పూనేందుకు సైతం బీజేపీ నేతలు విశ్వప్రయత్నం చేశారు. ఇది జాట్లకు అవమానకరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ సెలవిచ్చారు. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఘాటుగానే స్పందించారు. 'సభలో నన్ను అధికార పార్టీ ఎంపీలు మాట్లాడనివ్వలేదు. నేను దళితుడిని అయినందుకే వారు అలా ప్రవర్తించారని నిందించవచ్చు కదా' అని అడిగారు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన ప్రశ్నల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు. భద్రతా వైఫల్యం, అసాధారణ రీతిలో ప్రతిపక్ష ఎంపీల మూకుమ్మడి సస్పెన్షన్ కంటే బెనర్జీ మిమిక్రీ ముఖ్యమైన విషయమా అని ప్రశ్నించారు. ఏదేమైనా ప్రాధాన్యత కలిగిన అంశాలపై సభలో చర్చ జరగకుండా చేయడంలో బీజేపీ విజయం సాధించింది. మోడీ హయాంలో హాస్యాన్ని, చతురతను పట్టించుకునే పరిస్థితి లేదు. వ్యంగ్య చిత్రాలు గీసిన అనేక మంది కార్టూనిస్టులను అరెస్ట్ చేశారు. మోడీని అనుకరించి మిమిక్రీ చేసిన శ్యామ్ రంగీలాపై అక్రమ కేసులు పెట్టారు.

27న హైదరాబాద్‌కు ఉపరాష్ట్రపతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఈనెల 27వ తేదీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హైదరాబాద్ రానున్నారు. ఆయన పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. దీనిపై శనివారంనాడామె సమన్వయ సమావేశం నిర్వహించారు. తొలిసారిగా ఉప రాష్ట్రపతి రాష్ట్రానికి వస్తున్నారనీ, దీనికి సంబంధించి పోలీసు బందోబస్తు, పోలీసు బ్యాండ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆరోగ్య, ఆర్అండ్‌బీ, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పని చేయాలనీ, ప్రముఖుల సందర్శన సజావుగా, ప్రభావవంతంగా జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డీజీపీ రవిగుప్తా, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా జోంగ్తు, సెక్రటరీ ఆర్ అండ్ బీ శ్రీనివాస్‌రాజు, సీఎండీ టీఎస్ఎస్‌పీడీసీఎల్ ముష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రా దిశగా

•భారత్‌-ఆస్ట్రేలియా మహిళల టెస్ట్ •నేటి తొలి సెషన్ కీలకం







ముంబయి: వాంఖడే స్టేడియంలో జరుగుతున్న భారత్‌-ఆస్ట్రేలియా మహిళల ఏకైక టెస్ట్ డ్రా దిశగా పయనిస్తోంది. మూడోరోజైన శనివారం తొలి, రెండో సెషన్లలో భారత మహిళా బౌలర్లు విఫలం కాగా.. మూడో సెషన్‌లో రాణించారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు మూడోరోజు ఆట నిలిచే సమయానికి 5వికెట్ల నష్టానికి 233పరుగులు చేసింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 46పరుగుల ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ స్కోర్ ఏడు వికెట్ల నష్టానికి 376పరుగులతో భారత మహిళల జట్టు మరో 30 పరుగులు మాత్రమే జోడించి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. దీప్తి శర్మ 78 పరుగులవద్ద ఔట్ కాగా.. పూజా వస్త్రాకర్(47) అర్ధసెంచరీకి చేరువలో ఔటయ్యింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 406 పరుగులకు ఆలౌటైంది. అలాగే ఆస్ట్రేలియాపై 187పరుగుల ఆధిక్యాన్ని లభించింది. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డినర్‌కు నాలుగు, సదర్లాండ్, కిమ్ గ్రాత్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా ఆరంభంలో ధాటిగానే ఆడింది. ఓపెనర్ బెత్ మూనీ (33), మరో ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ (18) బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 49పరుగులు జోడించారు. ఈ క్రమంలో మూనీ రనౌట్ కావడంతో భారత్‌కు తొలి బ్రేక్ లభించింది. ఆ తర్వాత లిచ్‌ఫీల్డ్‌ను స్నేహ్ రాణా బౌల్డ్ చేసింది . దీంతో ఆస్ట్రేలియా 56 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఆసీస్‌ను ఎలీస్ పెర్రీ(45), మెక్‌గ్రాత్(73) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. ఈ ఇరువురూ మూడో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. మూడో సెషన్ దాకా ఈ జోడీ భారత బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొంది. టీ విరామానికి ముందు పెర్రీని స్నేహ్ రాణా పెవిలియన్ చేర్చడంతో మెక్‌గ్రాత్.. కెప్టెన్ అలిస్సా హీలి(32)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. టీ విరామం తర్వాత ఆసీస్ రెండు వికెట్లు కోల్పోయింది. ఆ రెండు వికెట్లు భారత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ సాధించింది. 71వ ఓవర్లో ఐదో బంతికి మెక్‌గ్రాత్‌ను బౌల్డ్ చేసిన కౌర్.. 79వ ఓవర్లో హీలిని వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో ఆసీస్ ఐదో వికెట్ కోల్పోయింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి సదర్లాండ్ (12), గార్డ్‌నర్(7) క్రీజులో ఉన్నారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ ఐదు వికెట్లు కోల్పోయి 233 పరుగులు చేసింది.

ప్రస్తుతం ఆసీస్.. 46 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం సెషన్‌లో ఆసీస్‌ను ఆలౌట్ చేస్తే.. భారత్‌కు గెలుపు చేరువైనట్లే.

స్కోర్‌బోర్డు

ఆస్ట్రేలియా మహిళల తొలి ఇన్నింగ్స్: 219 , భారత్ మహిళల తొలి ఇన్నింగ్స్: 406

ఆస్ట్రేలియా మహిళల రెండో ఇన్నింగ్స్: మూనీ (రనౌట్) రీచా ఘోష్ 33, లిట్చ్‌ఫీల్డ్ (బి)స్నేహ్ రాణా 18, ఎలీసా పెర్రీ (సి)యాస్తికా భాటియా (బి)స్నేహ్ రాణా 45, తహిల మెక్‌గ్రాత్ (బి)హర్మన్‌ప్రీత్ 73, ఎలీసా హీలీ (ఎల్‌బి)హర్మన్‌ప్రీత్ కౌర్ 32, సథర్లాండ్ (బ్యాటింగ్) 12, గార్డినర్ (బ్యాటింగ్) 7, అదనం 13. (90ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 233పరుగులు.

వికెట్ల పతనం: 1/49, 2/56, 3/140, 4/206, 5/221

బౌలింగ్: రేణుకా ఠాకూర్ 8-3-22-0, పూజ వస్త్రాకర్ 8-0-36-0, స్నేహ్ రాణా 17-3-54-2, దీప్తి శర్మ 19-5-30-0, రాజేశ్వరి గైక్వాడ్ 27-10-42-0, జెమిమా రోడ్రిగ్స్ 2-0-13-0, హర్మన్‌ప్రీత్ కౌర్ 9-0-23-2.

వచ్చే ఐపిఎల్ సీజన్‌కు హార్దిక్ దూరం?



ముంబయి: 2024 ఐపిఎల్ సీజన్‌కూ ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలను ముంబయి ఫ్రాంచైజీ హార్దిక్ పాండ్యకు అప్పగించింది. గుజరాత్ టైటాన్స్ సారథిగా ఉన్న అతడిని తీసుకొచ్చి మరీ కెప్టెన్ అంటూ ప్రకటించేసింది. వచ్చే ఐపిఎల్ సీజన్‌లో హార్దిక్ పాండ్య ఆడకపోవచ్చని సమాచారం. ఐసిసి వన్డే ప్రపంచ కప్‌లో గాయపడిన పాండ్య స్వదేశంలో ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌తోపాటు దక్షిణాఫ్రికా పర్యటనకూ దూరమయ్యాడు. కనీసం అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కైనా జట్టులోకి వస్తాడని భావించినా ప్రయోజనం లేకపోయింది. గాయం తీవ్రత కారణంగా ఆఫ్ఘన్ సిరీస్‌తోపాటు 2024 ఐపిఎల్‌లోనూ ఆడటం కష్టమేనని తెలిసింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా అతడి విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి బిసిసిఐ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఐపిఎల్‌లో పాండ్య గైర్హాజరుపై ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువరించలేదు.

టిటి ఛాంప్స్ హర్మీత్, బైస్యా జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్



పంఛకుల(హర్యానా): 85వ జాతీయ టేబుల్ టెన్నిస్ (టిటి) ఛాంపియన్లుగా హర్మీత్ దేశాయ్, పొయ్యంటి బైస్యా నిలిచారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో హర్మీత్ 10-12, 12-10, 14-16, 11-9, 11-8, 9-11, 11-8(4-3) సెట్ల తేడాతో జి. సాథియాన్‌ను చిత్తుచేశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో బైస్యా 10-12, 11-7, 11-6, 11-9, 8-11, 11-4తో 4వ సీడ్ అహికా ముఖర్జీని చిత్తుచేసి తొలిసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. సెమీస్‌లో పొయ్యంటీ బైస్యా డిఫెండింగ్ ఛాంపియన్ ఆకుల శ్రీజపై సంచలన విజయం సాధించి ఫైనల్‌కు చేరింది.

బంగ్లాదేశ్‌కు ఊరట

మూడో వన్డేలో న్యూజిలాండ్‌పై గెలుపు

సిరీస్ 2-1తో కివీస్ కైవసం

నేపియర్ : మూడో, చివరి వన్డేలో బంగ్లాదేశ్‌కు ఊరట లభించింది. న్యూజిలాండ్‌తో శనివారం జరిగిన మూడో వన్డేలో బంగ్లాదేశ్ జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన 31.4ఓవర్లలో 98పరుగులకే కుప్పకూలింది. అనంతరం బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొసైన్ శాంటో(51), అమనుల్ హక్(37) రాణించడంతో 15.1ఓవర్లలో వికెట్ నష్టపోయి 99పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హసన్ షకీబ్‌కు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విల్ యంగ్‌కు లభించాయి. ఈ ఓటమితో బంగ్లాపై న్యూజిలాండ్ జట్టు స్వదేశంలో 19మ్యాచుల్లో విజయాలకు బ్రేక్ పడినట్లయింది.



నవచిత్రం

సంక్రాంతి కానుకగా రిలీజ్



ప్రియాంక అరుళ్ మోహన్, ధనుష్

ధనుష్ నటిస్తున్న పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అయ్యింది. ఫస్ట్ సింగిల్ 'కిల్లర్ కిల్లర్..' పాటకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

శనివారం మేకర్స్ 'కెప్టెన్ మిల్లర్' సెకండ్ సింగిల్ క్రీనీడలే పాటని విడుదల చేశారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ ఈ పాట కోసం హార్ట్ టచ్చింగ్ నెంబర్‌ని స్కోర్ చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. సింగర్ జావేద్ అలీ చాలా లైవ్లీగా అలపించారు. ఈ పాటలో ధనుష్, ప్రియాంకా అరుళ్ మోహన్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసిన విధానం చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది. 1930-40 బ్యాక్ డ్రాప్‌లో హ్యూజ్ బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. శివ రాజ్ కుమార్, సందీప్ కిషన్ పవర్ ఫుల్ రోల్స్‌లో నటిస్తున్న ఈ పీరియడ్ ఫిల్మ్‌లో ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయిగా నటిస్తోంది. టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్ సహ నిర్మాతలు. సంక్రాంతి కానుకగా తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అరుణ్ మాథేశ్వరన్, నిర్మాతలు: జి. శరవణన్, సాయి సిద్ధార్థ్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: సిద్ధార్థ నుని. ఎడిటింగ్: నాగూరన్, ఆర్ట్: టి.రామలింగం.

కన్నప్ప తొలి షెడ్యూల్ పూర్తి



మంచు విష్ణు

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. న్యూజిలాండ్‌లో 90 రోజుల పాటు నిర్విరామంగా సాగిన ఫస్ట్ షెడ్యూల్ ముగిసిందని చిత్రయూనిట్ ప్రకటించింది. ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టుగా మోహన్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో, 'న్యూజిలాండ్‌లో 600 మంది హాలీవుడ్, భారతదేశంలోని అతిరథ మహారథులైన నటీ నటులతో.. థాయిలాండ్, న్యూజిలాండ్ సాంకేతిక నిపుణులతో విష్ణు హీరోగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. 90 రోజుల మొదటి షెడ్యూల్ న్యూజి లాండ్‌లోని అద్భుతమైన లొకేషన్స్‌లో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా చిత్రీకరణ పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి వస్తున్నాం' అని తెలిపారు. పాన్ ఇండియా వైడ్‌గా రాబోతోన్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ల మీద విష్ణు మంచు నిర్మిస్తున్నారు. మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, ప్రభాస్ వంటి హేమాహేమీలు నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈమూవీకి హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ పని చేస్తున్నారు.

అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్‌గమ్'. మానస చౌదరి హీరోయిన్. రవికాంత్ పేరేపు దర్శకుడు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈనెల 29న విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు రవికాంత్ పేరేపు మీడియాతో మాట్లాడారు.

- 'క్షణం' తర్వాత 'కృష్ణ అండ్ లీల' చేశాను. వాటి తర్వాత కొత్తవాళ్ళతో చేయడానికి 'బబుల్‌గమ్' కథ రాశాను. రోషన్ నాకు ముందే తెలుసు. తను హీరోగా పరిచయం అవుతున్నారని తెలిసి రోషన్‌ని కలిశాను. ఈ కథకు తను పర్ఫెక్ట్ ఫిట్ అనిపించాడు. తర్వాత మా జర్నీ మొదలైంది.

- ఇది కొత్తవాళ్ళతోనే చేయాల్సిన కథ. 22 ఏళ్ల తర్వాత కాలేజ్ పూర్తి చేసుకుని వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడతాం. అప్పటి వరకూ మన ఫ్యామిలీ మనల్ని ప్రోటెక్ట్ చేస్తారు. ఒక్కసారి మన ప్యాషన్‌ని వెతుక్కుంటూ బయటికి వెళ్ళినపుడు అంతా కొత్తగా అనిపిస్తుంది. ఈ క్రమంలో ఎలాంటి కెరీర్‌ని ఎంచుకోవాలి?, డబ్బు ఉంటే సరిపోతుందా?, మనకి ఇష్టమైనది చేయాలా? ఇలా చాలా కన్ఫ్యూజన్స్ ఉంటాయి. ఇలాంటి సమయంలో అనుకోకుండా జీవితంలోకి ప్రేమ వస్తే ఎలా డీల్ చేస్తాం? అనే అంశాల సమాహారమే ఈ సినిమా. ఈ సినిమాకి 'బబుల్ గమ్' టైటిల్ పెట్టడానికి కారణం ఏంటంటే, ఇందులో బబుల్‌గమ్ పై ఒక డైలాగ్ ఉంది. లవ్, రిలేషన్ షిప్స్ బబుల్‌గమ్ లాంటిది. మొదట్లో తియ్యగా ఉంటుంది. తర్వాత అంటుకుంటుంది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్.

- ఇది ప్రేమకథ ప్రధానంగా ఉండే రిలేషన్ షిప్ డ్రామా చిత్రం. రోషన్ ఫెంటాస్టిక్. ట్రైలర్‌లో చూసింది పది శాతమే. సినిమాలో చాలా అద్భుతంగా చేశాడు. రోషన్, మానస ఇద్దరూ చాలా చక్కగా నటించారు. అలాగే ఇందులో నటించిన మిగతా నటీనటులు కూడా చక్కని ప్రతిభ కనపరిచారు.

- సంగీత దర్శకుడు శ్రీచరణ్ నాకు స్కూల్‌లో ఉన్నప్పటి నుంచి తెలుసు. క్షణం, కృష్ణ అండ్ లీల.. ఇప్పుడు 'బబుల్‌గమ్'కి చేశాడు. హబీబీ, జాను, ఇజ్జత్ పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంకో రెండు పాటలు ఉన్నాయి. మహేశ్వరి మూవీస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వండర్‌ఫుల్ నిర్మాణ సంస్థలు. సినిమాకి కావాల్సిన ప్రతీదీ ఎక్కడా రాజీ పడకుండా సమకూర్చారు. పెట్టాల్సిన దానికంటే ఎక్కువ బడ్జెట్ పెట్టారు.



ఈ సినిమా విషయమై చిరంజీవిని కలవడం నాకు ఫ్యాన్ బాయ్ మూమెంట్. ఆయనకి నేను డై హార్డ్ ఫ్యాన్‌ని. 'ఇజ్జత్...' పాట ఆయనకి చాలా బాగా నచ్చింది. మా టీజర్ రిలీజ్ చేసిన తర్వాత చాలా బజ్ వచ్చింది. అలాగే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ బజ్‌కి తగ్గట్టే సినిమా అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నా. సినిమాలో ఇంటర్వెల్, క్లైమాక్స్ హైలెట్‌గా ఉంటాయి.

- రవికాంత్ పేరేపు

ఒకే పాత్రతో బంది



ఆదిత్య ఓం

సింగిల్ క్యారెక్టర్‌తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే హీరో ఆదిత్య ఓం చేయబోతున్నారు. ఎప్పుడూ డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఆయన ఈసారి 'బంది'గా అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు.

గల్లీ సినిమా బ్యానర్ మీద ఈ మూవీని వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా, తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

'ఓ సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో ఈ ట్రైలర్‌లో చూపించారు. ఏ మనిషైనా తిండి, నీళ్ళు, డబ్బు, స్వాతంత్ర్యం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలా కోరుకున్న ఓ వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బందిగా రూపొందించారు. ఈ ట్రైలర్‌లో అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆదిత్య ఓం చూపించారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించారు. మధుసూధన్ కోట సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని చిత్రీకరించారు. ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేశారు. మూడేళ్ళ కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని చిత్రీకరించడం విశేషం. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

ఈ స్పందన ఊహించలేదు



హర్షవర్ధన్ రామేశ్వర్

కళ్యాణ్ రామ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్ లైన్. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్స్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. ఈనెల 29న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదలవుతుంది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ, 'ఈ చిత్రానికి సంగీతం, నేపథ్య సంగీతానికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని అనుకోలేదు. అందరికీ నచ్చుతుందని అనుకున్నాం. కానీ ఈ రేంజ్‌లో ప్రశంసలు వస్తాయని ఊహించలేదు. అందరూ ఫోన్లు చేసి ప్రశంసిస్తున్నారు. ఈ సినిమా వరకు చాలా విదేశీ సంప్రదాయ వాయిద్యాలు వాడాం. సహజంగా ఉండాలనే అలా ప్రయత్నించాం. ఇప్పుడు అది అందరికీ నచ్చేసింది. 1940 నేపథ్యం కాబట్టి బాగానే రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ నట విశ్వరూపాన్ని చూస్తారు. 'బింబిసార'ను మించేలా ఉంటుంది. సంయుక్త మీనన్ అద్భుతంగా నటించారు. అభిషేక్ నామా నన్ను చాలా నమ్మారు. చాలా సపోర్టివ్‌గా నిలిచారు. ఇందులో మూడు పాటలుంటాయి. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డులు కూడా వస్తాయేమో(నవ్వుతూ). కెమెరామెన్ సౌందర రాజన్ ప్రాణం పెట్టారు. అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. వాటికి తగ్గట్టుగానే ఆర్ఆర్ ఉంటుంది. మేం ఎంత చేసినా విజువల్స్ లేకపోతే ఆ ప్రభావం కనిపించదు. నాకు మ్యూజిక్ బేస్డ్ మూవీని డైరెక్ట్ చేయాలని ఉంది. గిటార్ బేస్డ్ కథ, డ్రమ్స్ శివమణి కథను తెరపైకి తీసుకురావాలని ఉంది' అని తెలిపారు.

రోటి కపడా రొమాన్స్



'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ 'రోటి కపడా రొమాన్స్' చిత్రాన్ని సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మిస్తున్నారు.

హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. శనివారం ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ పేరిట పబ్లిసిటీ వీడియోను విడుదల చేశారు.

'ఇదొక వైవిధ్యమైన కథాంశంతో రూపొందిన యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్. ఈ ఫస్టడోస్‌లో ఉన్న యూత్‌ఫుల్ మూమెంట్స్, ఫ్రెండ్‌షిప్, రొమాన్స్ ఇవన్నీ యూత్‌కు ఇది మంచి కిక్ ఇచ్చే సినిమాలా అనిపిస్తుంది. నలుగురు స్నేహితుల కథ ఇది. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈ చిత్రంలో చూపిస్తున్నాం. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడా ఉన్నాయి. అభిరుచిగల నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈ చిత్రం యూత్‌కు ఓ ఫెస్ట్‌లా ఉంటుంది' అని అన్నారు.

ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: జేడీ మాస్టర్, అసోసియేట్ ప్రొడ్యూసర్: నాగార్జున వడ్డె, డీఓపీ: సంతోష్ రెడ్డి, సంగీతం: హర్ష వర్ధన్ రామేశ్వర్, ఆర్ ఆర్ ధ్రువన్, వసంత్.జి, పాటలు: క్రిష్ణ కాంత్, కాసర్ల శ్యామ్, రఘురామ్, ఎడిటర్: విజయ్ వర్ధన్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: విక్రమ్ రెడ్డి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.